TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 101 ISSUE NO : 101 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | బుధవారం, సెప్టెంబర్ 17 2025 Wednesday,September,17,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను. పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

## నేడు ప్రజాపాలన దినోత్సవం



- పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సిఎం

హైదరాబాద్,సెప్టెంబర్16: తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జ్ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ మిగతా2లో...

## మందుల రీ-లేబులింగ్ తప్పనిసరి కాదు

మందుల రీ-లేబులింగ్‌పై ఫార్మా కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఊరట

మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: ఫార్మాస్యూటికల్ రంగానికి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. కొన్ని వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లను ఇటీవల తగ్గించిన నేపథ్యంలో, మార్కెట్లో ఇప్పటికే ఉన్న మిగతా2లో...

2లో.

## ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా మిగతా2లో...

## బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

1xBet బెట్టింగ్ యాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు సమన్లు

నటుడు సోనూ సూద్‌ను కూడా విచారణకు పిలిచిన అధికారులు

గతంలో శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను ప్రశ్నించిన ఈడీ



2లో.

## కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..

జీఎస్టీపై దృష్టి సారించిన తెలంగాణ బీజేపీ

ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ నియామకం

కమిటీలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,


ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబుకు చోటు



2లో.

## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,సెప్టెంబర్16: భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. మిగతా2లో...

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి

ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



హైదరాబాద్,సెప్టెంబర్16: జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్డీలో మిగతాది 2లో...

## సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండండి

: సైన్యానికి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: సాంప్రదాయ యుద్ధ పద్ధతులకు కాలం చెల్లాయని, ఇకపై దేశం ఎదుర్కోబోయేది సమాచార, సైద్ధాంతిక, పర్యావరణ, జీవ సంబంధిత యుద్ధాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

## సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి

సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



2లో.

## మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు

20మందికి నియామక పత్రాలు అందచేత



2లో.

## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ

మాదకద్రవ్యాల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం భారీ చర్యలు

ఎన్‌సీబీ నివేదిక ఆధారంగా కేంద్ర హోం శాఖ నిర్ణయం

జాబితాలో బంగ్లాదేశ్, నైజీరియా, మయన్మార్ దేశీయులు

కొత్త వలస చట్టం నిబంధనల ప్రకారం బహిష్కరణ ప్రక్రియ

ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విదేశీయులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్ర మించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకు న్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మిగతాది 2లో...



# కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

### తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..

**హైదరాబాద్,సెప్టెంబర్16:** తెలంగాణలో జీఎస్టీపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించేందుకు బీజేపీ నడుం బిగించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న జీఎస్టీ సంబంధిత నిర్ణయాలను క్షేత్రస్థాయికి బలంగా చేరవేసే లక్ష్యంతో ఆరుగురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందరరావు మంగళవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు బొమ్మ జయశ్రీ, క్రాంతి కిరణ్, పోరెడ్డి కిశోర్ రెడ్డి, హనుమాండ్లు కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానంలో ఎప్పటికప్పుడు చేస్తున్న మార్పులు, వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడమే ఈ కమిటీ యొక్క ప్రధాన విధి అని తెలుస్తోంది.

## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ

(మొదటి పేజి తరువాయి)

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది.ఈ జాబితాను ఇప్పటికే హోం మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత ఏజెన్సీలకు అందజేసినట్లు సమాచారం. బహిష్కరణకు గురికానున్న వారిలో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాలకు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో అదుపులో ఉన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంలోని నిబంధనల ప్రకారం వీరిని వారి సొంత దేశాలకు పంపించే ప్రక్రియను చేపట్టనున్నారు.

## బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:**అక్రమ బెట్టింగ్ యాప్ 1ఇదీవ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ప్రశ్నించిన అధికారులు.. తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, ప్రముఖ నటుడు సోనూ సూద్‌లకు సమన్లు జారీ చేశారు. ఈ నెలలోనే వారిని విచారించేందుకు ఈడీ సిద్ధమైంది.ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 22న రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూ సూద్ విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేసినందుకు గాను వారి ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాలపై అధికారులు ఆరా తీయనున్నారు. కాగా, ఈ కేసులో భాగంగా బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి మంగళవారం తమ పత్రాలను ఈడీ అధికారులకు సమర్పించారు.ఈ విషయంపై వారి తరఫు న్యాయవాది శశి కౌశిక్ మాట్లాడుతూ, "వారు సమర్పించినవి సాధారణ పత్రాలు మాత్రమే. అందులో ముఖ్యమైనవి ఏమీ లేవు. విచారణలో భాగంగా అధికారులు వారి కాంటాక్టులను ధృవీకరించుకుంటున్నారు. ఇది కేవలం దర్యాప్తులో ఒక సాధారణ ప్రక్రియ మాత్రమే" అని వివరించారు.1ఇదీవ్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాల్లో భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ ఆరోపణలు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ యాప్‌కు ప్రచారకర్తలుగా వ్యవహరించిన ప్రముఖులపై దృష్టి సారించింది. గతంలో భారత మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు. సైప్రస్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థపై ఇప్పటికే యూకే, అమెరికా, రష్యా, స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఆర్థిక అవకతవకల ఆరోపణలతో నిషేధం అమల్లో ఉంది. గతేడాది సంచలనం సృష్టించిన 'మహాదేవ్ సట్టా యాప్' కుంభకోణం తరహాలోనే ఈ కేసులో కూడా పలువురు సెలబ్రిటీల ప్రమేయం బయటపడటం గమనార్హం.

## మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు 20మందికి నియామక పత్రాలు అందచేత

**హైదరాబాద్,సెప్టెంబర్16:** హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ- గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు.

## సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

(మొదటి పేజి తరువాయి)

ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025లో ఆయన ప్రసంగించారు.ప్రస్తుత కాలంలో యుద్ధాలు ఎప్పుడు, ఎలా మొదలవుతాయో ఊహించడం చాలా కష్టమని రాజ్‌నాథ్ అన్నారు. "యుద్ధం రెండు నెలలు జరగొచ్చు, ఏడాది లేదా ఐదేళ్లయినా కొనసాగవచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మన సైనిక సామర్థ్యం సరిపడా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సంఘర్షణల నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న సైన్యం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత అయిన 'సుదర్శన చక్ర' వ్యూహాన్ని నిర్మించేందుకు కమాండర్లు చొరవ తీసుకోవాలని రాజ్‌నాథ్ కోరారు. ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వాస్తవిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకు మధ్యకాలిక, పదేళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన 'జై' (జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) మంత్రం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు.ఆత్మనిర్భరత అనేది కేవలం నినాదం కాదని, అది మన దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి అత్యంత కీలకమైన అవసరమని ఆయన పేర్కొన్నారు.

# మందుల రీ-లేబులింగ్ తప్పనిసరి కాదు

(మొదటి పేజి తరువాయి)

మందుల ప్యాకెట్లపై కొత్త ధరల స్టిక్కర్లను తప్పనిసరిగా అంటించాలన్న నిబంధనను రద్దు చేసింది. సెప్టెంబర్ 22లోపు మార్కెట్లోకి విడుదలైన స్టాక్‌ను వెనక్కి పిలవడం లేదా రీ-లేబులింగ్ చేయడం తప్పనిసరి కాదని ఫార్మాస్యూటికల్స్ విభాగం స్పష్టం చేసింది.

ఈ నెల ప్రారంభంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వైద్య పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ మార్పు నేపథ్యంలో, మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను రీ-లేబుల్ చేయడం ఆచరణ సాధ్యం కాదని, ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని ఫార్మా పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) ఒక కీలక ప్రకటన జారీ చేసింది.పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేకుండా, సవరించిన ధరలతో కూడిన జాబితాను కంపెనీలు జారీ చేస్తే సరిపోతుందని తెలిపింది. ఈ కొత్త ధరల జాబితాను డీలర్లు, రిటైలర్లతో పాటు రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు, ప్రభుత్వానికి అందించాలని సూచించింది. రిటైలర్లు తమ వద్ద ఆ జాబితాను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. దీనివల్ల మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండవని, రోగులకు మందుల కొరత ఏర్పడదని ప్రభుత్వం భావిస్తోంది.

మరిన్ని సంస్కరణలు అవసరం: ఏఐఎంఈడీ

జీఎస్టీలో మరిన్ని సంస్కరణలు చేపట్టాలని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైస్ ఇండస్ట్రీ (ఏఐఎంఈడీ) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రిఫండ్లలో ఉన్న పరిమితులు, ఇన్వర్టెడ్ డ్యూటీ సమస్యలను పరిష్కరించాలని కోరింది. సర్వీసులు, క్యాపిటల్ గూడ్స్‌పై చెల్లించిన ఐటీసీకి కూడా రిఫండ్ అనుమతించాలని, ఇన్‌పుట్స్‌పై ఒకే విధంగా 5 శాతం జీఎస్టీ విధించాలని సూచించింది.

ఏఐఎంఈడీ ఫోరమ్ కోఆర్డినేటర్ రాజీవ్ నాథ్ మాట్లాడుతూ, "ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఇన్‌పుట్స్‌పై చెల్లించిన జీఎస్టీకి పూర్తి రిఫండ్ ఇస్తున్నారు. దీనివల్ల వ్యాపారాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయి. మన దేశంలోనూ ఇలాంటి సంస్కరణలు తీసుకువస్తేనే ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గుతాయి... 'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం అవుతుంది" అని అభిప్రాయపడ్డారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

### మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి - సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

### రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్16:** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సిఎం అభినందనలు



**హైదరాబాద్,సెప్టెంబర్16:** 7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన దినోత్సవం

(మొదటి పేజి తరువాయి)

జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

### ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

(మొదటి పేజి తరువాయి)

దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

(మొదటి పేజి తరువాయి)

ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

(మొదటి పేజి తరువాయి)

కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు.పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా ధ్వర కంటి అద్దాలు మందులు అందజేశారు, అధ్యక్షుడు,సత్య ఆంజనేయులు




**నమస్తేస్తు భారత్,15=9=2025= నారాయణ పేట జిల్లా:**మక్తల్ లయన్స్ క్లబ్ భీమా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేసుకున్న వారికి కంటి అద్దాలు మందులు అందజేయడమైనది ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అంజన్ ప్రసాద్ కోశాధికరి ఆడేం సత్యనారాయణ వైద్య సిబంది జ్యోతి ఖాజా పాల్గొన్నారు

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి






**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 17 న ఉదయం 10 గంటలకు నిర్వహించే జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాల ని అధికారులను ఆదేశించారు.వేడుకల నిర్వహణలో ఎవరికి ఇచ్చిన బాధ్యతలను వారు సక్రమంగా చేయాలనిఈ సందర్భంగా ఆమె లైన్ డిపార్ట్ మెంట్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, కలెక్టరేట్ ఏవో జయసుధ, ఆర్డీఓరామచంద్రనాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లాన్ టెన్నిస్ లో ప్రతిభ చూపిన అదనపు ఎస్పీని అభినందించిన :జిల్లా ఎస్పీ



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్** :హైదరాబాదులో జరిగిన 22వ ఓపెన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్షిప్ నేషనల్ లెవెల్ లో 55 ఏజ్ కేటగిరిలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్ మరియు మల్టీ జోన్ -1 శ్రీ చంద్రశేఖర్ రెడ్డి లు లాన్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో పోటీపడి ఫైనల్ లో జూబ్లీ హిల్స్ టీమ్ పై గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా నుండి పాల్గొన్న అదనపు ఎస్పీని, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీస్ విధుల పట్ల కర్తవ్యం నిబద్ధతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణం అని అదనపు ఎస్పీ సాధించిన విజయం యువ పోలీసులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని మరిన్ని విజయాల సాధించాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవనికి పోలీసులు రిహార్సల్




**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**సెప్టెంబర్ 17న జరుగునున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో సెర్మోనియల్ గార్డ్ రిహార్సల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ యం.డి రియాజ్ హుల్ హక్ గారు సెర్మోనియాల్ గార్డ్ రిహార్సల్స్ తనిఖీ చేసి బాగా చేయాలని ఆర్మూడ్ రిజర్వ్ పోలీసులకు తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ,అర్ ఎస్ ఐ లు శ్వేత, కృష్ణ చైతన్య, శిరీష, ఆర్మూడ్ రిజర్వ్ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల కుల ఆచారాల పెద్దల పండుగకు సెలవు ప్రకటించిన ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు

### వానవాసీ కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా కార్యదర్శి మైపతి సంతోష్ కుమార్




**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధి:** ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం కోయ జనజాతి ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధాలతో ఉత్తరా కార్తిలో ఆదివాసీ పూర్వీకులను గౌరవించే అనవాయితీ ఉంది ప్రకృతిని ఆరాధిస్తూ పర్యావరణాన్ని జంతు జలం పక్షులను, మానవ విలువలను సామాజిక బాధ్యతలను గుర్తు చేస్తూ సమాజ శాంతీ కోసం పూర్వీకులను కొలుచుకొనే పండుగ పెద్దల పండుగ ఆ రోజున పెద్దలను కూడికొని, కొత్త గా పెళ్లయిన వారినీ పెద్దలతో కలపడం జరుగుతుంది, ఇటీ పండుగను గుర్తించి సెలవు ప్రకటించిన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారికి గారికి ధన్యవాదములు ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ కోరకు ప్రభుత్వం తరుపున కృషి చేస్తున్న మంత్రి సీతక్కకు ధన్యవాదములు కోయ వేల్పుల అభివృద్ధి కోరకు నిధులు మంజూరు చేయడంతో సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ జరుగుతున్నవి అన్నారు. జిల్లా లోనీ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ప్రభుత్వ కార్యాలయాలో సెలవు ప్రకటించి వారి సంస్కృతిని పరిరక్షణ చేసే విధంగా కృషి చేయడం అభినందనీయం అన్నారు

# అక్రమ నిర్మాణాలను తొలగించాలి

### -సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్.




నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 లో వున్న స్థలం కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లల అక్రమ నిర్మాణాల పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లోని ప్రజావానిలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ - 274 లో పత్రాలతో పర్మిషన్ను తీసుకొని అక్రమ నిర్మాణలను చేపడుతున్నారు. అని అన్నారు. నిజాంపేట్లో ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారింది అని అన్నారు. బాచుపల్లి తహసీల్దార్ పుల్ సింగ్ గారికి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్ గారికి మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ గారికి టౌన్ ప్లానింగ్ సరిత గారికి అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగింది. అని అన్నారు.అటి కబ్జా దారులకు స్థానిక అధికారులే సహకరిస్తున్నారు అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అని అన్నారు.



COMMUNIST PARTY OF INDIA (CPI)
BACHUPALLY MANDAL COUNCIL
H.No. 2-62/5/55/24, Indranna Colony, Nizam Pet, Medchal Dist- 500 090
Mandal Secretary
PALABINDELA SRINIVAS
Cell No 7989180093, 9666399443

తేదీ :- 16-09-2025

శ్రీయుత గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి,

విషయం : బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ -233/15 ప్రభుత్వ భూమి కబ్జా గురించి.

అయ్యా!


Citizen Copy
GOVERNMENT OF TELANGANA
MAHATMA JYOTHIBA PHULE PRAJA BHAVAN
PRAJAVANI RECEIPT

| | | | |
|---|---|---|---|
| Grievance ID: | GMDCL160925000007 | Grievance Date: | 16-SEP-2025 |
| Citizen Name: | P Srinivas | Mobile No.: | 7989180093 |

Your Grievance has been forwarded to the Medchal Malkajigiri District Collector for resolution. Kindly note the Grievance ID for further reference.




కనుక వెంటనే పై కబ్జా, అక్రమ నిర్మాణాలు తొలిగించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశి.యాదయ్య, పీ.దాస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.కర్ణాటక ,మహారాష్ట్ర లో నిజాం పాలనలోని హైదరాబాద్ స్టేట్ జిల్లాలో అధికారికంగా నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు .ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల ఆత్మకు శాంతి కలగాలంటే విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.చాలా మంది తెలంగాణ విమోచన దినోత్సవం గురించి భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.కొందరు విలీన దినం అని,మరికొందరు విద్రోహ దినం అని మరియు ఇంకొందరు విమోచన దినోత్సవం అని అంటున్నారు.ఒక్కసారి ఈ విషయాలపై విశ్లేషణ చేస్తే ఖచ్చితంగా విమోచన దినోత్సవం మే సరియైనది అని చెప్పక తప్పదు. ఎందుకనగా విలీనం అంటే ఎలాంటి పోరాటం చేయకుండా శాంతి,చర్చల ద్వారా నిజాం ప్రభుత్వం హైదరాబాద్ స్టేట్ లోని తెలంగాణ జిల్లాలను భారత దేశంలో కలిపితే విలీన దినోత్సవం అనవచ్చు కానీ నిజాం ప్రభుత్వం ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు మరియు ఎంతో మంది తెలంగాణ అమరులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత భయపడి భారతదేశంలో అంతర్భాగం చేశారు.కావున ఇది విలీనం కాదు అని అనిపిస్తుంది.విద్రోహ దినం అని మరికొందరు అంటున్నారు.ఎందుకంటే నిజాం పాలన ముగిసిన తర్వాత పటేళ్లు, పట్వారీ లు పేద ప్రజలను చాలా రకాలుగా పీడించి వారి భూములను స్వాధీన పరుచుకున్నాయి కావున విద్రోహ దినం అని అంటున్నారు. ఇది కూడా సరి అయినది కాదు అని అనిపిస్తుంది,ఎందుకంటే మనం పోరాటం చేసి తెలంగాణ జిల్లాలను నిజాం వారి నుండి భారత



దేశంలో భాగంగా చేసుకున్నాము. పటేళ్ల నుంచి, పట్వారీ నుండి కాదు అనే విషయం గుర్తుంచుకోవాలి.చివరికి విమోచనం దినం.విమోచనం అంటే మన తెలంగాణ జిల్లాలను హైదరాబాద్ స్టేట్ లోని నిజాం పాలన నుంచి స్వాతంత్ర్య భారత దేశంలో కలపాలని,మేము భారతీయులం కావున ప్రత్యేక దేశంగా ఉండాలనుకోవడం లేదు అని కులాలకు,వర్గాలకు అతీతంగా పోరాటం చేసి నిజాం పాలన కు ముగింపు పలికి స్వాతంత్య భారతంలో స్వేచ్ఛగా భారతీయులందితో హాయిగా,ఆనందంగా జీవితం గడపాలని నిజాం పాలన కు వ్యతిరేకంగా పోరాటం చేసి సాధించుకున్నారు కావున విమోచన దినోత్సవం మే సరియైనది అ మేధావులు,విద్యావేత్తలు మరియు సామాజికవేత్తల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు కావున తెలంగాణ ప్రభుత్వం యావత్తు ప్రజల ఆకాంక్ష మేరకు సెప్టెంబర్ 17 ను ప్రతి సంవత్సరం అధికారికంగా విమోచన ఉత్సవాలు నిర్వహించని



విజ్ఞప్తి చేశారు.అదే విధంగా నిజాం తూటాలకు బలి అయిన తెలంగాణ వీరుల చరిత్రలను పాఠ్యాంశాలలో చేర్చి బోధించాలని కోరారు.తెలంగాణ తొలి మరియు మలి దశ ఉద్యమాలలో ప్రాణాలు కోల్పోయిన తెలంగాణ అమర వీరులు కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు.తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి స్వాతంత్ర్య సమరయోధుల మాదిరిగా సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) సంపత్ రావు

### సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు

**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధి:**ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణిలో మొత్తం (71) దరఖాస్తులు రాగా, అందులో (26) రెవెన్యూ,





(06)ఇందిరమ్మ ఇండ్లు కోసం (07)పెన్షన్, (06)ఉద్యోగం, ( 26)ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# రజకుల అభివృద్ధికి కృషి మంత్రి పొన్నం ప్రభాకర్

### సెక్రటేరియట్ లో గ్రేటర్ హైదరాబాద్ రజకుల అభివృద్ధి,సమస్యలపై నిర్వహించినప్రత్యేకసమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే

**నమస్తే భారత్ షాద్ మగర్ సెప్టెంబర్16:** హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో గ్రేటర్ హైదరాబాద్ రజకుల అభివృద్ధి ,సంక్షేమం పై బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అధ్యక్షత ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో గ్రేటర్ హైదరాబాద్ లో ధోబీ ఘాట్ ల నిర్వహణ, అభివృద్ధి ,అలాగే మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధోబీ ఘాట్ల శాశ్వత స్థలాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి మంజూరైన నిధులను వాడుకొని త్వరిత గతిన పనులు చేపట్టాలని కోరారు.రజక సంఘం ప్రతినిధుల విజ్ఞప్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని హైదరాబాద్ కలెక్టర్ ని ఆదేశించారు. ఈ సభలో షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్



మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన,బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాల మాయ దేవి,తెలంగాణ రజక సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ ఎండీ చంద్రశేఖర్,అదనపు సంచాలకులు ఆశయ్య, ఆర్డీఓ రామకృష్ణ,రజక సంఘం ప్రతినిధి నరసింహ,కోట్ల శ్రీనివాస్,సంపత్, తదితరులు పాల్గొన్నారు.





## జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ తిమ్మాపూర్ విద్యార్థుల ప్రతిభ

**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్16:** షాద్ నగర్ రామ్ మందిరంలో బాలరాజ్ మాస్టర్ నిర్వహించిన స్టేట్ లెవెల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ 2025 ఛాంపియన్షిప్ నిర్వహించినారు అందులో రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల్ మున్సిపాలిటీ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు పాల్గొన్నారు కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి మెడల్స్ ని సాధించినారు మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు శివ.గీతేశ్వర్. వాసుదేవ్. సంజయ్ రెండవ స్థానంలో హర్ష. అవినాష్. మీనా.మూడవ స్థానంలో ప్రశాంత్. శ్రీ వర్ధన్. రహిమత్అలీ కైవసం చేసుకున్నారు.గెలిచిన విద్యార్థులకు తాండ్ర విశాల మేడం చేతుల మీదుగా మెడల్స్ ని అందుకున్నారు తాండ్ర విషయాల మేడం మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే చాలా అవసరం అని చెప్పారు గెలిచిన విద్యార్థులను మరియు కరాటే మాస్టర్ శివకృష్ణ గౌడ్ ని అభినందించారు.



## షాద్ నగర్ పట్టణం లోని 8వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్







**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్ 16:**షాద్ నగర్ మున్సిపాలిటీ లో 8వ వార్డు అయ్యప్ప కాలని, ఆర్టీసీ కాలనీ లో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధుల ద్వారా మంజూరైన 80.0 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లప్పుడూఉంటుందని,భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,షాద్ నగర్ గ్రంధాలయం కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి,నేతలు అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,వర్ష గౌడ్,జయ ప్రకాష్, అందే మోహన్,అందే శ్రీకాంత్ , కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్,మాధవులు యాదవ్,అర్జున్ లక్ష్మణ్,దిలీప్, చంద్రశేఖర్,రవితేజ ,శ్రీశైలం గౌడ్,మసూద్ ఖాన్ శ్రీనివాస్,కాలనీ వాసులు సాయి కృష్ణ,దాసా కృష్ణయ్య,అనిల్ కుమార్, అరుణ్,శేఖర్,రాజు,కోట లింగం, రఘు, సాయిరామ్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## దోపిడిని ఎండగట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**





**నమస్తే భారత్ :-మరిపెడ:**తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో సాకలి ఐలమ్మ నిర్వహించిన పాత్ర మహా అద్భుతం భూస్వాముల దోపిడీ విధానాలపై గలమెత్తి తిరుగుబాటు జండా ఎగర వేసిన విప్లవ నారీ చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చాకలి ఐలమ్మ కు మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో హమాలి వర్కర్స్ యూనియన్ మరియు స్ట్రెండర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆమెకి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ వ్యవసాయం చేసుకొని జీవిస్తున్న ఐలమ్మ కుటుంబం పై భూస్వాముల కన్ను పడింది.ఐలమ్మ పంట కోస్కరమ్మని భూస్వాములు తన గుండాలను ఐలమ్మ పై దాడికి తోలుతారు. ఆంధ్ర మహాసభ నాయకత్వంలో భూస్వాముల ఆగడాలను ఎదిరించి వారిని తరిమి కొట్టిన వీర వనిత ఐలమ్మ అన్నారు. గ్రామ గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల కోసం తన ఊపిరి ఉన్నంత కాలం పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో సంబంధంలేని బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి దుష్టశక్తులు ఇవ్వాలా మసిభూషి మారెడికాయ చేసే విధంగా వక్రీకరిస్తున్నారని వీరన్న ఎద్దేవ చేశారు. వాళ్ల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కొండ ఉప్పలయ్య సురబోయిన బిక్షం మరిపెడ స్ట్రీట్ వండర్స్ నాయకులు షేక్ జానీ మియా లూనావత్ రమేష్ షేక్ సైదులు జ్యోతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్ లో మీలాద్ నబీ సంబరాల్లో పాలస్తినా జెండాలు

**మన దేశానికి వ్యతిరేకంగా జెండాలు ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**శంషాబాద్ మండల బిజెపి నాయకుల డిమాండ్**



**నమస్తే భరత్ , రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16.** శంషాబాద్ లో మిలాద్ నబి సంబరాల్లో భాగంగా దేశానికి వ్యతిరేకంగా జెండాలు ఎగురవేసిన వారిపై చట్టారీత్య చర్యలు తీసుకోవాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో భాజపా నాయకులు మాట్లాడుతూ శంషాబాద్ పురపాలక పరిధిలో ఇటీవల మైనారిటీతో మిలాన్ నబి సంబరాలు చేసుకున్నారని దీంట్లో భాగంగా అతి ఉత్సాహంతో పరాయి దేశమైన పాలస్తీనా జెండాను మన భారతదేశానికి వ్యతిరేకంగా రెపరెపలాడించడం జరిగిందని, కనుక దీనికి కారుకులైన వారి పైన చట్టానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మున్సిపాలిటీ అధ్యక్షులు కొనమల్ల దేవేందర్, జనరల్ సెక్రెటరీ విజయభాస్కర్ రెడ్డి, నాయకులు కొలను గురువారెడ్డి, కొండా పరమేశ్వర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, శీలం రవి, కుమార్, దమ్మైగూడ రవీందర్ రెడ్డి, సుఖేందర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మలికంటి రాజయ్య భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

**మరిపెడ మండల కుమ్మర సంఘం కమిటీ సభ్యులు**



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని తాళ్ల ఉకల్ గ్రామం లో మన కుల బాంధవులు గ్రామ కుమ్మర సంఘ కమిటీ ప్రధాన కార్యదర్శి మలికంటి రమేష్ తండ్రి మలికంటి రాజయ్య అనారోగ్యం తో చనిపోయాడు వారికి మరిపెడ మండల కుమ్మర సంఘం కమిటీ వారు నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు అలువాల ఉపేందర్ ప్రజాపతి ప్రధాన కార్యదర్శి దూకుంట్ల వెంకన్న గౌరవ సలహాదారులు రాచకొండ రామచంద్రయ్య అసోసియేట్ అధ్యక్షుడు బొమ్మనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా హెల్త్ క్యాంప్

**డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ**

**డాక్టర్ విష్ణువర్ధన్ ఆస్పత్రి సూపరిండెంట్**

**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్16:**బుధవారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో “ స్వస్థ నారి శక్తివంత కుటుంబ అభియాన్ స్త్రీలకు మరియు పిల్లలకు అన్ని రకాల వ్యాధులపై, అన్ని రకాల స్పెషలిస్టు వైద్యులతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడు తుంది అని డాక్టర్ విజయలక్ష్మి మరియు ఆస్పత్రి సూపర్డెంట్ విష్ణువర్ధన్ తెలియజేశారు. ఈ క్యాంపు ప్రారంభోత్సవానికి ఉదయం 9:30 గంటలకు ముఖ్య అతిథులుగా షాద్ నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ వస్తున్నారని డాక్టర్ వి విజయలక్ష్మి తెలియ జేశారు. ఈ మెగా హెల్త్ క్యాంపు లో అన్ని రకాల వ్యాధులతో పాటు,రక్త పరీక్షలు మరియు మూత్ర పరీక్షలు, రక్తపోటు,




షుగర్,హిమోగ్లోబిన్ టెస్టులు నిర్వహించబడును అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు.ఈ క్యాంపులో ప్రత్యేకంగా స్త్రీలకు మరియు పిల్లలకు పరీక్షలు నిర్వహించడం ముఖ్య ఉద్దేశం మహిళా ఆరోగ్యమే కుటుంబ బలం అని,ఆరోగ్యమైన తల్లి- ఆరోగ్యవంతమైన పిల్లలు, కుటుంబం,సమాజం, శక్తివంతం కావడం అని ఆరోగ్యవంతమైన మహిళ- శక్తివంతమైన కుటుంబానికి మూలం అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఇట్టి మెగా హెల్త్ క్యాంపును షాద్ నగర్ పట్టణ మహిళలు మరియు పిల్లలందరూ కూడా ఇట్టి మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగము చేసుకోవలసిందిగా షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మిషాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మెగా హెల్త్ క్యాంపుకు వచ్చే పేషెంట్లు అందరూ కచ్చితంగా ఆధార్ కార్డు కానీ లేదా అబా కార్డు కానీ తీసుకొని రావాలని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు.

## ఆదివాసీల ఆచారాలు దెబ్బతినకుండా గుడి ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలి

**యుద్ధ ప్రాతిపదికన గుడి నిర్మాణం**

**అమ్మవార్ల చరిత్ర తెలిసేలా చర్యలు తీసుకుంటాం**

**మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా నమస్తే భారత్ (ప్రతినిధి):**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆచారాలు దెబ్బ తినకుండా మేడారంలోని అమ్మవార్ల గద్దెలను సుందరంగా తీర్చిదిద్దుతామని, యుద్ధ ప్రాతిపదిక పై గుడి నిర్మాణ ఏర్పాట్లు చేసి భక్తులకు అందుబాటులో తేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలు పూజార్ల అభిప్రాయం మేరకే నూతన గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని ఆమె స్పష్టం చేశారు సోమవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణంలో గిరిజన పూజారులు, ఆర్కిటిక్, దేవాదాయ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. , ఎస్పీ డాక్టర్ శబరీష్ , పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావులతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గిరిజన



జాతరగా పేరుందిన సమ్మక్క సారలమ్మ జాతరలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, గుడి ప్రాంగణాన్ని మార్పులు చేర్పులు చేయడంలో గత కొద్ది రోజులుగా పూజారులతో సమావేశం అవుతున్నామని అన్నారు సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు గోత్రాల ప్రకారం గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని, దీనిపై గతంలోనే ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు ఆ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంత డబ్బు ఖర్చయినా వెయ్యి సంవత్సరాలు పాటు నిలిచిపోయేలా నిర్మాణం ఏర్పాట్లు జరగాలని ఆదేశించారని, గుడి గొప్పతనం తో పాటు భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారని తెలిపారు చిన్న గద్దెల మార్పిడి వలన అపచారం జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయా పూజారుల అభిప్రాయం మేరకే పనులతో కొనసాగుతాయని, గద్దెల ప్రాంతాన్ని 20 ఫీట్ల వెడల్పుతో 80 ఫీట్ల పొడుగుతో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ పై అపారమైన నమ్మకం ఉన్న రేవంత్ రెడ్డి మా ప్రభుత్వం అధికారం రావడానికి పాదయాత్ర అమ్మవారి సన్నిధి నుండే ప్రారంభించారని,తల్లుల దీవెనల కోసం జాతరకు ముందు జాతర సమయంలో అమ్మవార్ల ఆశీస్సుల కోసం మేడారం రానున్నారని అన్నారు. రానున్న మేడారం మహా జాతర సందర్భంగా భక్తులు అవలీలంగా తల్లులు దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేయబోతున్నామని, భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వనదేవతల చరిత్ర 7 వందల రూపాలను పూజారులు గుర్తించి ప్రతిపాదించారని, పరిశీలించి గుడి చుట్టూ ఏర్పాటు చేయ బోతున్నామని, నూతన గుడి నిర్మాణం భక్తులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. యజ్ఞం కంటే ఎక్కువగా నిర్మాణ పనులు చేపట్ట డమే కాకుండా భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకుంటా మని తెలిపారు ఈ సందర్భంగా పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు మాట్లాడుతూ గుడి నిర్మాణం చేస్తామని పాలకులు హామీ ఇవ్వడంతోనే తాము అనుమతి ఇస్తున్నామని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్మాణ పనులు పూర్తి చేయడా నికి సహకరిస్తామని అన్నారు. నూతన గుడి నిర్మాణం ఏర్పాట్లపై పలు సంఘాల నాయకుల ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఈ ఓ వీరస్వామి, గిరిజన పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండండి: ఏఎస్ఐ సంజీవ్

**-సైబర్ నేరాలను అరికట్టడానికి అవగాహన ఒక్కటే మార్గం..**

**-సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వండి.**

**ఉట్నూర్ మండలం / నమస్తే భారత్:**ఉట్నూర్ పోలీసులు ఉట్నూరు మండల కేంద్రంలో ప్రజలకు సామాజికాంశాలైన సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, బాల్యవివాహాలు చేయరాదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, డయల్100 కాల్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ సంజీవ్ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలను ఎంచుకొని, వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాన ఒక్కటే మార్గం అని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ప్రజ





లకు సూచించారు. వాట్స్ అప్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల ద్వారా వచ్చే అనుమానిత లింక్ లను, ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయరాదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయా లకు దూరంగా ఉండాలన్నారు. మీ కుమారుడు ,కూతురు అరెస్టై మా కస్టడీలో ఉన్నారని, కేసు లేకుండా వదిలెయ్యాలంటే డబ్బు పంపండి అని సిబిఐ, ముంబై పోలీస్, కస్టమ్స్, ఈ డి, అధికారులమంటూ వచ్చే కాల్స్ కు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఏ పోలీస్ కానీ, మరే ఇతర దర్యాప్తు సంస్థలు గాని డబ్బు అడగవని అన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చేసి గాని లేదా www.cybercrime.gov.in లో సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలన్నారు.వాట్స్ అప్ గ్రూప్ లలో అనవసర ఫార్వార్డ్ మెసేజ్ లు, అనవసర లింక్స్ పెడితే గ్రూప్ అడ్మిన్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో దొంగతనాల నిర్మూలనకు, అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు పోలీసులు మహేష్, విజయ్, నిహారిక, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం అందజేత

**పూజారుల అంగీకారం మేరకే గద్దెల ప్రాంతంలో మార్పిడి మేడారం**

**ములుగు జిల్లా నమస్తే భారత్ (ప్రతినిధి):**డీ పీ ఆర్ పూర్తి కాగానే ముఖ్యమంత్రి ముందు నిర్ణయం దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయవద్దు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గిరిజన గోత్రాలు, పూజ ఆచారాల ప్రకారం అమ్మవార్ల పూజారుల అంగీకారం పూర్తి అయిన అనంతరమే గద్దెల ప్రాంతంలో నూతన టెక్నాలజీతో పనులను ప్రారంభిం చడం జరుగుతుందని, పూర్తిస్థాయిలో డీ పీ ఆర్ పూర్తికాగానే ముఖ్యమంత్రి ముందు సమావేశమై పూర్తి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములు అప్పగించిన 41 మందికి ఇంచర్లలోని ఏకో పార్క్ వద్ద ప్రభుత్వ భూమి కేటాయిస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పట్టాలను అందచేశారు.రైతులకు నష్టపరిహారం అందజేత ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం మండలంలోని ఇంచర్ల గ్రామ శివారులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేశారు అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహా మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పలు గ్రామాల గుండా రోడ్డు విస్తరణ పనులు చేయడమే కాకుండా డైవర్షన్ రోడ్లను ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి సంబంధించిన నివేదికలను సంబంధిత అధికారులు తయారు చేస్తున్నారని



తెలిపారు.జాతర సందర్భంగా రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, గత జాతర సందర్భంగా రైతులకు నష్టపరిహారం అందించడం జరిగిందని అన్నారు. గత కొద్ది రోజులుగా గిరిజన పూజారులు, దేవాదాయశాఖ అధికారులత, ఆర్కేటిలాజి అధికారుల తో పలు దాఫాలుగా సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంలో పలు రకాల నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. పూర్తిస్థాయిలో డిపిఆర్ తయారు అయిన అనంతరమే పనులను వేగవంతం చేసి జాతరకు పక్షం రోజుల ముందే పనుల్లో ముగిస్తామని తెలిపారు. గిరిజన పూజారులు, భక్తుల విశ్వాసం దెబ్బ తినకుండా ఆలోచనలు చేస్తున్నామని, వెయ్యి సంవత్సరాలు నిలిచిపోయేలా మంచి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని, పనులు ప్రారంభం ప్రారంభించక ముందే పలువులు పలు రకాల ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ములుగు జిల్లా ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ప్రాంతంగా తెరకెక్కిందని, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, దట్టమైన అడవి ప్రాంతం తో పాటు పలు రకాల పర్యాటక ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. గద్దెల ప్రాంతంలో చిన్న గద్దెలను మాత్రమే కొంత మార్పిడి చేసే అవకాశం ఉందని, గద్దెలపై రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. దేవుని దగ్గర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారాని ప్రపంచవ్యాప్తంగా అమ్మవార్ల ప్రాముఖ్యత సంతరించుకున్నదని అన్నారు. ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకునే పనులను ప్రారంభించడం జరుగుతుందని, మేడారం ప్రాంతంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కను కోరారు ములుగు జిల్లా అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కోసం భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటా మని, ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అటవీ శాఖ వారు ఏకో పార్కును ఏర్పాటు చేయడంతో ఇక్కడి ప్రాంతం రానున్న రోజులలో అందనంత అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములు అప్పగించిన 41 మంది రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17 ను విద్రోహ దినంగా పాటించాలి

**నమస్తే భారత్ :-తొర్రూరు:**1948 సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచనా,విముక్తి కాదని.. విద్రోహ దినంగా పాటించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న అన్నారు.మంగళవారం న్యూడెమోక్రసీ తొర్రూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ భూమికోసం, భూక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం నెత్తురు చిందిన చరిత్ర మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానిదని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా తెలంగాణలో 3 వేల గ్రామాలు విముక్తిని పొందాయని,10 లక్షల ఎకరాల భూముల ను నిరుపేద ప్రజలు దున్నుకున్నారని తెలిపారు.పోరాటంలో వేలాది మంది ఉద్యమకారులను తమ కర్కశ మరతుపాకులతో కాల్చి వేసిందన్నారు.తెలంగాణ మట్టి మొత్తం నెత్తుటి ముద్దయ్యిందని అన్నారు.కానీ నాటి వీరోచిత పోరాటానికి



తిలోదకాలిచ్చి కొంత మంది ఉద్యమకారులు తెలంగాణకు విమోచన వచ్చిందని, విముక్తి లభించిందని వక్రభాష్యాలు చెబుతున్నారని,మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్న నేడు దోపిడీకి గురవుతునే వున్నాయని,నాడు పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు దొరల పాలైందన్నారు. నాడు కొట్లాడి సాధించుకున్న 10 లక్షల ఎకరాల భూములు తిరిగి దొరల పాలవుతుందన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు పాలనకు తెరలేపిందని,బీజేపీ,ఆర్ఆర్ఎస్ ఈ పోరాటాన్ని హిందూ–ముస్లిం ల మధ్య జరిగిన మత యుద్ధంగా చరిత్రను తప్పుగా చూపిస్తోందని, మతోన్మాద శక్తులు చేసే ఈ దుష్ప్రచారాన్ని నేటి తెలంగాణ ప్రజలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామికవాదులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు ఆశోద యాకు, మంగీలాల్, శ్రీను, చంద్రు, వెంకన్న, సరిరామ్, మల్లికార్జున, వెంకటస్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర మాస్టర్ ప్లాన్ ప్రజా అభిప్రాయం సేకరణ చేయాలి

**మేడారం రెండువ రౌండ్ టేబుల్ సమావేశం**
**అక్టోబర్ 21న ఆదివారం ఉదయం, 10 గ, లకు**

**ములుగు జిల్లానమస్తే భారత్(ప్రతినిధి):** మేడారం సమ్మక్క భవనము లో సమ్మక్క పూజారి సిద్ధబోయిన సురేందర్ రౌండ్ టేబుల్ సమావేశం అధ్యక్షన మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ప్రాంతంలో పేసా చట్టం అమలులో ఉంది కనుక శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర అబివృద్ధి పనులు ప్రజా అభిప్రాయం సేకరణ చేసి కార్యక్రమం నిర్వహించాలని అన్నారు , మాస్టర్ ప్లాన్ పీసా గ్రామ సభా ఎందుకు చేయడం లేదు అని ప్రశ్నించారు మేడారం చుట్టు ప్రక్కల గ్రామాల సమస్యలు గురించి వాటి పరిష్కారాల గురించి ప్రభుత్వం పరిశీలన చేయాలని అన్నారు సమ్మక్క



సారలమ్మ వచ్చే భక్తులకు రోడ్డు రవాణా సౌకర్యాలు నిర్మించాలి, వాటర్ ,మరుగు దొడ్ల నిర్మాణం చేయాలి,మేడారం జంపన్న వాగులో ఇసుక రవాణా నిలిపివేయాలి అన్నారు అలాగే మేడారంలో వస్తువులకు బెల్లం కొబ్బరి, లిక్కర్ అధిక రేటు తగ్గించాలి జాతర ద్వారా పంట నష్ట పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి గ్రామలలో పరిశుద్ధ పనులు నిరంతరం చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాక లింగన్న రామన్న లచ్చన్న ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను మల్లెల మనోహర్ అల్లెం అశోక్ లు 6 గ్రామ పంచాయతీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు రెండోవ రౌండ్ టేబుల్ సమావేశం అక్టోబర్ 21న ఆదివారం మేడారంలో ఏర్పాటు చేస్తున్నాము అన్నారు 6 గ్రామపంచాయతీలు మేడారం ఊరట్టం నార్లపూరం బయ్యాక్కపేట కాల్వపల్లి వెంగళపూరం వివిధ గ్రామాలనుండి ఆదివాసులందరు పాల్గొన్నాలి

# టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు: చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల, సెప్టెంబర్ 16: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)పై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ధార్మిక సంస్థ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఇకపై అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వారిపై క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలక మండలి సమావేశంలో తీర్మానం చేశామన్నారు.మంగళవారం టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల వేళ.. వాహన సేవను తిలకించెందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ పాలక మండలి నియమించిన తర్వాత జరుగుతున్న మొదటి బ్రహ్మోత్సవమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం సీఎం చంద్రబాబు నాయుడు వారికీ పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అదే రోజు.. 2026 క్యాలెండరు, డైరీలను ఆయన ఆవిష్కరిస్తారని చెప్పారు. ఇక సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం యాత్రి సముదాయాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు.ఇక ఇస్రో సౌజన్యంతో క్రౌడ్



మేనేజ్‌మెంట్‌పై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. అలాగే తిరుమలలో విద్యుత్, పుష్పాలంకరణను అత్యంత సుందరంగా చేపడుతున్నట్లు వివరించారు. గరుడ సేవ రోజు.. మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.ఈ బ్రహ్మోత్సవాలకు ఐదు వేల మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. బ్రహ్మోత్సవాలు జరిగే 10 రోజులు.. సిఫార్సు లేఖలను అనుమతించబోమన్నారు. ఆ రోజుల్లో ఈ లేఖలను రద్దు చేశామని చెప్పారు. దాదాపు 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్‌గా పెట్టుకున్నామన్నారు. తిరుపతిలో అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు ఎల్ఈడి స్క్రీన్‌లను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జరిగే బ్రహ్మోత్సవాలకు కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఇక శ్రీవారి మెట్టు దారిలో 24 గంటలు భక్తులను అనుమతిస్తామని స్పష్టం చేశారు. ముంబాయికి చెందిన వారితో శ్రీవారి బ్రహ్మోత్సవాలను చిత్రికరిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో కర్ణాటకలో 7ఎకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అనంతవరంలోని శ్రీవారి ఆలయంలో రూ. 7.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు దళిత వాడల్లో రూ. 10 నుంచి రూ. 20 లక్షల నిధులతో 1000 ఆలయాలు నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయడు వెల్లడించారు.

# పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ఊరుకునేది లేదు.


**విజయవాడ:** టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు పచ్చి మోసగాళ్ళని, కాబట్టే ప్రజలు వారిని 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శలు గుప్పించారు. అమరావతి, విజయవాడపై పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పేర్ని నాని, తన భార్య పేరు మీద బియ్యం నొక్కేసారని, రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు దేవాలయాల భూమి ఆక్రమించుకొని దోపిడీ చేశారని మండిపడ్డారు. ఈ విషయంపై పేర్ని నాని ఎందుకు మాట్లాడటం లేదని బుద్ధా వెంకన్న ప్రశ్నించారు.నీ మూడు సింహాలు ఎక్కడ?విజయవాడ ఉత్సవాల కోసం గొల్లపూడిలో స్థలం లీజుకు తీసుకున్నామని, అది అందరికీ తెలిసిన విషయమేనని టీడీపీ నేత బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. వెల్లంపల్లి శ్రీనివాస్‌ను ఎద్దేవా చేస్తూ 'నీ మూడు సింహాలు ఎక్కడ?.. నీ జాతకం రెడ్ బుక్‌లో రాసి ఉంది' అని విరుచుకుపడ్డారు. దేవినేని అవినాష్ కబ్జాల జాతకం అందరికీ



తెలిసిన విషయమేనని ఆయన వ్యాఖ్యానించారు. కుట్రలు చేస్తున్నారుఈ ఉత్సవాలను చెడగొట్టేం దుకే దేవినేని అవినాష్, పేర్ని నాని, వెల్లంపల్లి శ్రీను కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాలను అడ్డంపెట్టుకొని పేర్ని నాని దోచుకున్నారని, పార్టీ నేతలతో కలిసి ఉత్సవాలపై విషయం చిమ్ముతున్నారని బుద్ద వెంకన్న మండిపడ్డారు.స్ట్రాంగ్ వార్నింగ్ అమరావతి రాజధానిపై వైసీపీ నేతలు రోజుకో మాట మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. అమరావతి, గుంటూరు, విజయవాడ కలిపి రాజధాని చేస్తున్నామన్నారు. ఇకపై 30 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. అమరావతి, విజయవాడపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు ఊరుకోరని బుద్ధా వెంకన్న వైసీపీ నేతలను హెచ్చరించారు.

# శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి హైకోర్టు షాక్

**అమరావతి, సెప్టెంబర్ 16:** ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ రాజీనామా ఆమోదించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి మంగళవారం ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలంటే అందుకు ఖర్చుల కింద రూ.10 చెల్లించాలంటూ సదరు న్యాయవాదిని ఈ కేసు విచారిస్తున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం 5 గంటల లోపు లీగల్ సర్వీస్ అథారిటీకి ఈ నగదు చెల్లింపులు జరగాలంటూ శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి స్పష్టం చేశారు ఇంతకీ ఏం జరిగిందంటే. .జయమంగళవెంకట రమణ..తొలుత టీడీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ కొద్ది నెలలకు ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి.. శాసన మండలికి పంపారు. అనంతరం తనకు విలువ ఇవ్వడం లేదంటూ 2024, నవంబర్‌లో తన ఎమ్మెల్సీ పదవితోపాటు వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఆ లేఖను శాసన మండలి చైర్మన్ కె. మోషేజ్ రాజుకు స్వయంగా అందజేశారు. కానీ ఆ లేఖను చైర్మన్ ఆమోదించ లేదు.ఈ నేపథ్యంలో తన రాజీమానా లేఖను ఆమోదించేలా శాసన మండలి చైర్మన్‌ను ఆదేశించాలంటూ జయమంగళ వెంకట రమణ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తమకు కొంత సమయం ఇవ్వాలంటూ శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాది కోర్టుకు కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని.. మరింత సమయం అంటే ఎలా అంటూ జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. మరింత




సమయం అంటే.. ఖర్చుల కింద రూ. 10 వేలు చెల్లించాలంటూ సదరు న్యాయమూర్తిని ఆదేశించారు.

# ప్రతి చిన్నారికి పోషణ ,సమగ్ర విద్య అందించడమే లక్ష్యం



**నమస్తే భారత్ :-తొర్రూరు:**ఐదేండ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో మంచి పోషణ, సమగ్ర విద్య అందించడమే లక్ష్యమని సిడిపిఓ కె.కమలాదేవి తెలిపారు. తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లకు పోషన్ బీ–పడాయి బీ పేరిట మంగళవారం డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో తొర్రూరు, పెద్దవంగర,నెల్లికుదురు మండలాల అంగన్వాడీ టీచర్లకు పోషణ, చిన్నారులకు ప్రాథమిక విద్య, బోధనలో వినూత్న పద్ధతులు, పోషణ ట్రాకర్ యాప్ వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఐదేండ్లలోపు పిల్లలు అంగన్?వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల ఎదుగుదల, మహిళల ఆరోగ్యానికి అంగన్వాడీ కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంతో చిన్నారులు,గర్భిణులు ,బాలింతల ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల వారి ఆరోగ్యం బాగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ సిడిపిఓ సంకీర్తన, సూపర్వైజర్లు మల్లీశ్వరి , శ్రీదేవి , గౌసియా, సునీత, శోభ, నాగమణి, బ్లాక్ కోఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి డిఎస్ఎఫ్ఐ జాతీయకన్వీనర్ డాక్టర్ వివేక్ సహాయం.

**భవిష్యత్తు లోనూ పాప చదువు విషయంలో సహాయంగా ఉంటానని హామీ డాక్టర్ వివేక్ పంపించగా అరక్వింటాబియ్యం, వెయ్యిరూపాయల నగదును అందజేసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.**

**నమస్తే భారత్ :-కురవి :**మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన దూదికట్ల రఘు(42) అనే ఓ.. నిరుపేద వడ్రంగి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు.. అతనికి భార్య, ఒక కూతురు ఉన్నారు. పాప ప్రస్తుతం పెద్దపల్లి గవర్నమెంట్ కాలేజ్ లో టిటిసి చేస్తుంది.కుటుంబ యజమాని ని అకస్మాత్తుగా కోల్పోవడంతో



దిక్కుతోచని స్థితిలో పడిన ఆ.. కుటుంబ పరిస్థితి తెలుసుకున్న డిఎస్ఎఫ్ఐ జాతీయకన్వీనర్ డాక్టర్ వివేక్ మానవత్వంతో స్పందించారు. తక్షణ సహాయంగా అరక్వింటాబియ్యం, రూ.1000/– నగదును అందజేసారు. భవిష్యత్తు లో పాప చదువు విషయంలో అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు.డిఎస్ఎఫ్ఐ జాతీయకన్వీనర్ డాక్టర్ వివేక్ తాను అందుబాటులో లేకపోవడంతో తనవంతు సహాయాన్ని ఆ.కుటుంబానికి అందజేయవలిసిందిగా కోరగా. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జర్నలిస్ట్ వీరన్న, మాజీ వార్డ్ సభ్యుడు దూదికట్ల సారయ్య లు కురవిలో వారి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులకు అందజేసారు.ఆ..నిరుపేదకుటుంబం డాక్టర్ వివేక్ కు ధన్యవాదాలు తెలిపారు.

# మేడారం లో 30 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**యూత్ జేపీసీ ములుగు జిల్లా కో కన్వినర్ సొలం రాంబాబు**



**ములుగు జిల్లా నమస్తే భారత్ (ప్రతినిధి):**మేడారం ప్రాంతం లో 30 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి అని యూత్ జేపీసీ కో కన్వినర్ సొలం రాంబాబు ప్రభుత్వముని కోరారు మేడారం జాతరకు వందల కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నారు సంతోషం కానీ ప్రజలకు శాశ్వతంగా ఉండే విదంగా ప్రభుత్వం దృష్టి పెట్టాలి అని మేడారం ప్రాంతం కొత్తూరు ప్రాంతం లో హాస్పిటల్ ఏర్పాటు చేస్తే మేడారం చుట్టు ప్రక్కల ఉన్న 18 గ్రామాలలో ఉన్న ప్రజలకు ఉపయోగపడుతుంది అని ప్రభుత్వం ఇప్పటికి అయినా దృష్టి పెట్టి మేడారం ప్రాంతం లో 30 పడకల హాస్పిటల్ మంజూరు చేయాలి అని కోరారు

# అసత్య ప్రచారాలపై టీటీడీ కన్నెర్ర

**తిరుపతి:** వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి టీటీడీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఇవాళ(మంగళవారం) మీడియాతో మాట్లాడారు. వైసీపీ సోషియల్ మీడియాలో కూడా టీటీడీపై నిరాధార వార్తలతో ఫేక్ ప్రచారం చేస్తూ బురద జల్లుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీపై అసత్య ప్రచారాలు చేసే వారీపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసే ఫేక్ ప్రచారాని భక్తులు నమ్మొద్దని సూచించారు. కరుణాకర్ రెడ్డి అసలు హిందూవే కాదని ఎంఎస్ రాజు ఘాటు వ్యాఖ్యలు చేశారు.కరుణాకర్ రెడ్డి తిరుమల రాజకీయ నిరుద్యోగి : భానుప్రకాష్ రెడ్డితిరుమల రాజకీయ నిరుద్యోగి భూమన కరుణాకర్ రెడ్డి నిత్యం టీటీడీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. తిరుమల పవిత్రత దెబ్బతినేలా ప్రతిరోజు అసత్యపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అలిపిరి వద్ద శిల్పకళ క్వార్టర్స్ ఉందని తెలిపారు. టీటీడీకి.. శిల్పకళ క్వార్టర్స్‌కు సంబంధం లేదని స్పష్టం చేశారు. బెంగుళూరుకు చెందిన భక్తుడు శనేశ్వర్ విగ్రహాని ఆర్డర్ ఇచ్చాడని గుర్తు చేశారు.చివరికీ ఆ భక్తుడు విగ్రహాని తీసుకోలేదని పేర్కొన్నారు. కరుణాకర్ రెడ్డికి మహావిష్ణువుకు.. శనేశ్వర్ విగ్రహానికీ తేడా తెలియ్యడం లేదని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో కూడా విగ్రహం అక్కడే ఉందని తెలిపారు. పథకం ప్రకారమే కరుణాకర్ రెడ్డి టీటీడీపై అసత్యపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి బోర్డు సమావేశంలో టీటీడీపై అసత్యపు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అసత్యపు ప్రచారం చేసిన కరుణాకర్ రెడ్డి.. భక్తులందరికీ క్షమాపణలు చెప్పాలని భాను ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఈ గూగుల్ యాప్ అస్సలు వాడకండి

**విజయవాడ:** ఓ గూగుల్ యాప్‌ను అస్సలు వాడొద్దంటూ విజయవాడ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఈ మేరకు ఒక పోస్టర్‌ను సైతం విడుదల చేశారు. సదరు యాప్ లేదా లింక్స్ కానీ ఉపయోగించి ఫొటోలు, వీడియోలు షేర్ చేసి ఇబ్బందుల్లో పడొద్దంటూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.గూగుల్ జెమినీ ఇటీవల తీసుకొచ్చిన ఏఐ టూల్ 'నానో బనానా'. ఈ టూల్ ద్వారా చాలా మంది తమ ఫొటోలను, వీడియోలను షేర్ చేసి వాటిని కావాల్సిన నమూనాల్లో తయారు చేసుకోవచ్చు. ఈ టూల్ ద్వారా జనరేట్ చేసిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
బుధవారం, సెప్టెంబర్ 17, 2025
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# నగరంలో ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన
## హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత



**హైదరాబాద్:** నగరంలో ఏబీవీపీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలంటూ నిరసన చేపట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. రూ. 8500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బారికేడ్లు నెట్టుకుంటూ.. కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు విద్యార్థులు యత్నించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బలగాలు విద్యార్థులను అడ్డుకున్నారు. దీంతో నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో ఏబీవీపీ నేతలను, విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసి సైదాబాద్ పీఎస్‌కు తరలించారు.

# నగరంలో పలుచోట్ల ఏసీబీ సోదాలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** విద్యుత్ శాఖలో పలువురు ఉన్నతాధికారులపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రంగంలోకి దిగారు. అందులో భాగంగా హైదరాబాద్ మహానగరంలోని మణికొండలో ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న అంబేద్కర్ నివాసం, ఆయన బంధువుల ని ఆయన కార్యాలయం లో సైతం సోదాలు చేపట్టారు.నగరంలోని మణికొండ, నార్సింగ్ డివిజన్లలో ఏడీగా అంబేద్కర్ విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే ఈ తనిఖీల్లో భాగంగా అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు.. భారీగా వ్యవసాయ భూములు, స్థలాలతోపాటు భవనాలను అంబేద్కర్ కొనుగోలు చేసినట్లు సమాచారం.అయితే ఇలా కూడబెట్టిన ఆస్తులకు తన బంధువులను బినామీలుగా సదరు అధికారి అంబేద్కర్ ఉంచినట్లు ఏసీబీ అధికారులు కనుగొన్నారు. దాంతో అంబేద్కర్ అవినీతి ఆస్తుల చిట్టాను ఏసీబీ అధికారులు లెక్కిస్తున్నారు. అలాగే అంబేద్కర్‌కు హైదరాబాద్‌తో సహా పలు జిల్లాల్లో ఆస్తులు ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా ఏర్పడి ఈ సోదాలు చేపట్టారు. ప్రస్తుతం ఈ సోదాలు కొనసాగుతున్నాయి.

# ఏడీఈ అంబేద్కర్ బంధువు
## ఇంట్లో రూ. 2 కోట్ల నగదు సీజ్



**హైదరాబాద్ :** విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ నివాసంతో పాటు ఆయన బంధువుల ఇంట్లో కూడా ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. అయితే అంబేద్కర్ నివాసంతో పాటు బంధువుల ఇంట్లో లెక్కలేనంతా డబ్బు బయటపడుతుంది. ఆస్తులు కూడా భారీ స్థాయిలో వెలుగు చూస్తున్నాయి. అంబేద్కర్ బంధువు ఇంట్లో రూ. 2 కోట్ల నగదు పట్టుబడినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. భారీగా బంగారం కూడా పట్టుబడింది. ఈ బంగారం విలువను కూడా అధికారులు లెక్కిస్తున్నారు.రూ. 2 కోట్ల నగదును చూసి ఏసీబీ అధికారులు విస్తుపోయారు. అన్ని రూ. 500 నోట్ల కట్టలే ఉన్నాయి. రూ. 200 నోట్ల కట్టలు ఒకట్రెండు ఉన్నాయి. ఈ నగదును లెక్కపెట్టేందుకు నోట్ల లెక్కింపు యంత్రాల సహాయం తీసుకున్నారు అధికారులు. సాయంత్రంలోగా మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉంది.ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు.ఈ క్రమంలో తనిఖీల్లో భాగంగా భారీ ఆస్తులు బయటపడుతున్నాయి. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం గుర్తించినట్లుగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమిని అంబేద్కర్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. అక్కడే మరో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం కూడా ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిశాక మరిన్ని వివరాలు వెల్లడిస్తాం ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.


# తినడానికి బియ్యం కూడా లేవు
## కన్నీరు పెట్టుకున్న మహిళా ఉద్యోగి



**హైదరాబాద్ :** వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని కాంగ్రెస్ సర్కార్ తమపై దయ ఉంచి ఇప్పటికైనా పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వద్ద ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగి మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని గార్ల నుంచి వచ్చాను. ఈసీజీ టెక్నిషీయన్‌గా పని చేస్తున్నాను. ఐదు నెలల నుంచి జీతాల్లేవు.. పిల్లలను ఎలా పోషించుకోవాలి.. మేం ఎలా బతకాలో అర్థం కావడం లేదు. ఫేస్ యాప్‌లో కూడా ప్రతి రోజు అటెండెన్స్ వేస్తున్నాం. అయినా కూడా జీతాలు ఇవ్వడం లేదు. కనీసం సెలవులు కూడా ఇవ్వడం లేదు. చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పిల్లల ఫీజులు కూడా కట్టలేని పరిస్థితి నెలకొంది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే మమ్మల్ని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అంటూ హేళన చేస్తూ విలువ ఇవ్వడం లేదు. ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగితో సంబంధం లేని పనులు చేయిస్తున్నారు. తినడానికి కూడా బియ్యం లేవు అంటూ ఆమె కన్నీరు పెట్టుకున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రోజుకో కొత్త ట్విస్ట్


**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** ఉప ఎన్నిక సమీపిస్తున్న తరుణంలో జూబ్లీహిల్స్‌లో రాజకీయం రోజుకో కొత్త ట్విస్ట్ తెరపైకి వస్తోంది. తాజా ఈ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బరిలో దిగుతున్నట్లు తెలుస్తోంది. బీసీ నినాదానంతో ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నారని సమాచారం. అలాగే ఈ ఉప ఎన్నికల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సైతం పోటీ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లు బరిలోకి దిగేందుకు సన్నాహకాలు చేస్తున్నాయి.బీఆర్ఎస్ మళ్లీ జూబ్లీహిల్స్ స్థానాన్ని తామే కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ భార్య సునీతను బరిలోకి దింపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరోవైపు ఇప్పటికే ఈ నియోజకవర్గంలోని డివిజన్ నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. వరుసగా సమావేశమవుతూ.. వారికి




దిశానిర్దేశం చేస్తున్నారు. అలాగే జనంలోకి వెళ్లి.. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలకు ఎలా మంగళం పాడిందో వివరించాలంటూ కేటీఆర్ ఇప్పటికే సోదాహరణగా వివరించారు.ఇంకోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రభావం త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలపై పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. ఆ క్రమంలో నియోజకవర్గ నేతలు, పార్టీ నేతలతో ఆయన ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చేయాలని ఈ సందర్భంగా నేతలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదీకాక.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేదు.ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకోసం ప్రణాళికులు సిద్ధం చేస్తున్నారు. ఇక కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. దీంతో ఆమె సైతం ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో తెలంగాణ జాగృతి తరుఫున ఆమె సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోలేదనే ఒక ప్రచారం సాగుతోంది.

# మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తు నాశనం చేయవద్దు

**హైదరాబాద్:** తమ పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని గ్రూప్–1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్–1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు హైదరాబాద్?లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. అసత్య ఆరోపణలతో గ్రూప్?–1 ర్యాంకర్లను మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.ఆ ఆరోపణలను నిరూపించాలి : గ్రూప్–1 పరీక్షల వివాదాన్ని రాజకీయంగా వాడుకోవద్దని పలువురి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. కొందరు రాజకీయ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని నిరూపించాలని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి, ఓ పూట తిని మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా తమ పిల్లలను కష్టపడి చదివించామని, ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే చివరికి రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు తమపై నిందలు వేస్తున్నారని వాపోయారు. తమకు అంత స్థోమత లేదని, మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు.మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తు నాశనం చేయవద్దు: గ్రూప్?–1 ర్యాంకర్ల తల్లిదండ్రులు %“రాజకీయ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని మాపై నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ తరహా రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని తీవ్రమైన మనోవేదనకు గురిచేయొద్దు” –46వ



ర్యాంకర్ తండ్రి ఆవేద అన్ని పార్టీల నేతలు సహకరించాలి : గ్రూప్?–1 పోస్టులు కొన్నామనే ప్రచారంతో తమ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, ఉద్యోగాలు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. నిందలు వేసి తమను మనోవేదనకు గురిచేయొద్దని, అన్ని పార్టీల నేతలు సహకరించి తమ బాధలు అర్థం చేసుకోవాలని సూచించారు. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలపాలని, తమ పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్–1 పరీక్షలు రాసి ర్యాంక్ సాధించారని చెప్పారు. హైకోర్టు తమకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు.“అసలు ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరు? వీటికి ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో సబ్? ఇన్స్?పెక్టర్? ఉద్యోగం వస్తే గ్రూప్–1 ఉద్యోగం కోసం చదివాడు. ఇప్పుడు ఇలా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడమేంటి?”– 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి ఈనెల 9వ తేదీన గ్రూప్–1 పరీక్ష మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు సింగిల్? బెంచ్? తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. గ్రూప్–1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, హాల్?టికెట్?, అభ్యర్థుల సంఖ్య పరంగా చూస్తే అవకతవకలు జరిగాయని భావించి వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారణ జరిపిన హైకోర్టు 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రూప్?–1 ర్యాంకర్ల తల్లిదండ్రులు హైదరాబాద్?లో మీడియా సమావేశం నిర్వహించారు.”నా భర్త చనిపోతే ఓ పాఠశాలలో కేవలం రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30 వేలను ఎప్పుడూ నా కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు రుజువు చేస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా అవసరం లేదు” – 368వ ర్యాంకర్ తల్లి”ఎంతో కృషి, పట్టుదల, కసితో గ్రూప్–1లో ర్యాంక్ సాధిస్తే కొంతమంది స్వార్థపరులు రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉంటున్నాం. ఇప్పుడు నాకు చాలా బాధగా ఉంది. రూ.3 కోట్లు కాదు రూ.30 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ ఎప్పుడు కూడా చూడలేదు. రాత్రి పగలు తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించుకున్నా”

# ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్,సెప్టెంబరు16:** హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్ల ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.ఆదర్శంగా నిలవాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# బీజేపీ భక్తులు సూడో జాతీయవాదులు: కేటీఆర్

**హైదరాబాద్:** బీజేపీ భక్తులు సూడో జాతీయవాదులు అని, కానీ బీఆర్ఎస్ మాత్రం నిఖార్సైన జాతీయవాద పార్టీ అని కేటీఆర్ అన్నారు. తమకు జాతీయవాదం అంటే ప్రతి భారతీయుడిని సమానంగా చూడడం అని, కులం.. మతం.. వర్గంతో బేధభావం లేకుండా ఉంటామన్నారు. జాతీయవాదానికి, అతివాద దేశభక్తి మధ్య ఉన్న తేడాను గమనించాలన్నారు. తన ట్వీట్‌లో జైహింద్ అని పేర్కొన్న కేటీఆర్ .. పెహల్గామ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాల మనోవేదనకు చెందిన కొన్ని న్యూస్ క్లిప్‌లను ప్రజెంట్ చేశారు.బీజేపీ మద్దతుదారులు రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించడం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్() అన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని అడ్డుకుంటూ సుప్రీంకోర్టు స్టే ఇవ్వడాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతం పలికిందని, కానీ బీఆర్ఎస్ వైఖరి పట్ల అసంతృప్తితో ఉన్న బీజేపీ భక్తులు .. అటు భారత రాజ్యాంగాన్ని పెహల్గామ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాల మనోవేదనకు చెందిన కొన్ని న్యూస్ క్లిప్‌లను ప్రజెంట్ చేశారు.బీజేపీ మద్దతుదారులు కానీ, అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను కానీ గౌరవించడం



లేదని కేటీఆర్ పేర్కొన్నారు. సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఆయన ఈ కామెంట్ చేశారు.సిగ్గులేని రీతిలో బీజేపీ నేతలు కపటత్వాన్ని ప్రదర్శిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్ తో భారత్ తలపడడాన్ని గుర్తు చేస్తూ పెహల్గామ్ ఉగ్రవాద బాధిత కుటుంబాలు తీవ్ర నిరసన వ్యక్తం చేసినా.. బీజేపీ మాత్రం ఏమాత్రం పట్టించుకోనట్లు వ్యవహరించిందని విమర్శించారు. పెహల్గామ్ దాడిలో 26 మంది అమాయ జరిగి అయిదు నెలలు కూడా పూర్తి కాలే దని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదానికి వాళ్లు బలయ్యారని, కానీ భారతీయ నేలపై ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తున్న దేశంతో టీమిండియా పోటీపడడం పట్ల బీజేపీలో ఎటువంటి పశ్చా త్తాపం లేదని ఆయన అన్నారు. బాధిత కుటుంబాలు నిరసన వ్యక్తం చేసినా అమానవీయకర రీతిలో మోసం చేశారన్నారు.

# మూసీలో బట్టలు లేకుండా మహిళ డెడ్ బాడీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కిస్మత్ పూర్‌లో దారుణ హత్య జరిగింది. 3 రోజుల క్రితం మహిళను హత్య చేసి మూసి నదిలో పడేశారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో.. మహిళ మృతదేహంగా గుర్తించారు. మహిళా ఒంటిపై దుస్తులు లేకపోవడంతో హత్య చేసినట్టుగా తెలుస్తుంది. ఈ హత్యకు గల కారణాలపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అతి త్వరలోనే ఈ హత్యకు గల నిందితులను అరెస్టు చేస్తామని తెలిపారు.రాజేంద్రనగర్ కిస్మత్ పూర్‌లో మహిళ డెడ్ బాడీ కలకలం. గుర్తు తెలియని మహిళ లను హత్య చేసిన దుండగులు. అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానం. మృత దేహంపై బట్టలు లేకపోవడంతో రేప్ అండ్ మర్డర్‌గా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, క్లూస్ టీమ్ బృందాలు పలు ఆధారాలు స్వేకరిస్తున్నాయి. కిస్మత్ పూర్ బ్రిడ్జి కిందకి మహిళలను తీసుకొని వెళ్ళి అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు.మూసీలో బట్టలు లేకుండా మహిళ డెడ్ బాడీ.. అంతు చిక్కని మిస్టరీగా మర్డర్ కేసు




!రాజేంద్ర నగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన వివరాల ప్రకారం. .మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కిస్మత్ పురా డెడ్ బాడీని చూసి స్థానికులు సమాచారం అందించారు. వెంటనే ఘటనస్థలికి చేరుకున్నాం డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం తరలించాము. డెడ్ బాడీని మహిళా డెడ్ బాడీగా గుర్తించాం. ఎక్కడో హత్య చేసి కిస్మత్ పురలో పడవేసినట్టుగా అనుమానిస్తున్నాం. డెడ్ బాడీ కుళ్ళిన స్థితిలో ఉంది. హత్య జరిగి రెండు మూడు రోజులు అయి ఉండవచ్చు. మృతురాలి వయసు 25 నుంచి 30 సంవత్సరా లలోపు ఉంటుందని భావిస్తున్నాం. డెడ్ బాడీ దొరికిన ప్రాం తానికి సమీపంలో సీసీ కెమెరాలు ఉన్నాయి వెరిఫై చేస్తున్నాం. మహిళపై అత్యాచారం చేసి హత్య చేసినట్టు అనుమానిస్తున్నాం. స్టేషన్లో ఉన్న మిస్సింగ్ కేసులను పరిశీలిస్తున్నాం. సమీప పోలీస్ స్టేషన్లలో ఏవైనా మిస్సింగ్ కేసులు ఉన్నాయా అని కూడా విచారిస్తాం. ఘటనా స్థలంలో క్లూస్, అలానే ఫింగర్ ప్రింట్స్ సేకరిస్తున్నాం. మృతురాలు ఎవరు.. ఆమెను హత్య చేసింది అన్నది ఎవరు? అన్నది త్వరలోనే తేలుస్తామని వెల్లడించారు.రేప్ అండ్ మర్డర్..?మృత దేహంపై బట్టలు లేకపోవడంతో రేప్ అండ్ మర్డర్‌గా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, క్లూస్ టీమ్ బృందాలు పలు ఆధారాలు స్వేకరిస్తున్నాయి. కిస్మత్ పూర్ బ్రిడ్జి కిందకి మహిళలను తీసుకొని వెళ్ళి అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు.. స్థానిక పరిసరాల్లో సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నారు.

# పుట్టింది కేరళలో చదివింది సైబర్ సెక్యూరిటీ
# చివరకు సచిన్ స్ఫూర్తితో క్రికెటర్‌గా

అంతర్జాతీయ క్రికెట్‌లో భారత మూలాలున్న ఆటగాళ్లు చాలామందే. ప్రస్తుతం పలు దేశాల జట్లలోని కనీసం ఒకరో ఇద్దరి ఆటగాళ్ల పూర్వీకులు భారతీయులే అనేది నిజం. తేజ నిడమనూరు, విక్రమ్‌జిత్ సింగ్ (నెదర్లాండ్స్) రచిన్ రవీంద్ర, అజాజ్ పటేల్(న్యూజిలాండ్), మాంటీ పనేసర్( ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్), సౌరభ్ నేత్రావల్కర్(యూఎస్ఏ), కేశవ్ మహరాజ్, సెనురన్ ముతుస్వామి (దక్షిణాఫ్రికా), దిల్‌ప్రీత్ బజ్వా (కెనడా)లు అందుకు ఉదాహరణ. ఈ జాబితాలో యూఏఈ ఓపెనర్ అలీషాన్ షరాఫు కూడా ఒకడు. అవును.. ఇతడు పుట్టింది కేరళలో. ఇంతకూ షరాఫు క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోవడానికి స్ఫూర్తి ఎవరు.. అతడి ప్లాన్ బీ ఏంటీ.. అనేవి చదవేద్దామా.షరాఫు తల్లిదండ్రులది కేరళలోని తిరువనంతపురం. 2003లోజన్మించిన అతడు చిన్నవయసులోనే యూఏఈకు వలస వెళ్లారు. దాంతో.. షరాఫు అక్కడే పెరిగాడు. క్రికెట్ మీద ఆసక్తి పెంచుకున్న అతడు 15 ఏళ్లకు అండర్ -19 జట్టుకు ఎంపికయ్యాడు. రెండేళ్ల తర్వాత టీ20ల్లో, ఆ మరుసటి ఏడాది వన్డేల్లో అరంగేట్రం చేశాడు. అప్పటినుంచి జట్టులో కొనసాగుతూ అనతికాలంలోనే కీలక ఆటగాడిగా ఎదిగాడు షరాఫు. ఇంటర్నేషనల్ టీ20లో అబుదాబీ నైట్ రైడర్స్ తరఫున ఆడడం అతడి ఆట స్వరూపాన్నే మార్చేసింది.ఆ జట్టు విధ్వంసక ఆల్‌రౌండర్లు ఆంద్రూ రస్సెల్, సునీల్ నరైన్ ద్వారా చాలా విషయాలు



నేర్చుకున్నాడు షరాఫు. ఆ ఇద్దరిని గమనిస్తూ.. క్రమంగా వాళ్లలా ధనాధన్ ఆడడం, ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టడంలో రాటుదేలిన ఈ డాషింగ్ బ్యాటర్.. ఇటీవల యూఏఈ సీనియర్ జట్టు తరఫున కెప్టెన్ ముహమ్మద్ వసీంతో కలిసి విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ప్రస్తుతం ఆసియా కప్‌లో మెరుస్తున్న షరాఫు క్రికెటర్ అవ్వడానికి కారణం భారత వెటరన్ సచిన్ టెండూల్కర్. అవును.. ఈ విషయాన్ని స్వయంగా షరాఫు వెల్లడించాడు.తొలి జ్ఞాపకం వరల్డ్ కప్‘క్రికెట్‌కు సంబంధించిన తొలి జ్ఞాపకం అంటే 2011 వన్డే వరల్డ్ కప్. ఆ టోర్నీలో నేను భారత్‌కు మద్దతుగా నిలిచాను. ఎందుకంటే క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ ఆడుతున్న చివరి ప్రపంచ కప్ అది. ఈ టోర్నీలో మాస్టర్ బ్లాస్టర్ ఆట చూశాకే నేనూ క్రికెటర్ అవ్వాలనుకున్నా. సచిన్ స్ఫూర్తిగా తీసుకొని క్రికెట్ మీద ఇష్టం పెంచుకున్నాను’ అని షరాఫు వెల్లడించాడు.అయితే.. ఒకవేళ క్రికెటర్‌గా ప్లాన్ బీగా ఉంటుందని సైబర్ సెక్యూరిటీ కోర్స్ కూడా చేశాడట. అయితే.. ఐఎల్ టీ20లో రాణించడం.. యూఏఈలో కీలక ప్లేయర్‌గా ఎదగడంతో ఇక వెనుదిరిగి చూసుకోవాల్సి రాలేదని అంటున్నాడు షరాఫు. ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో భారత్‌పై విఫలమైన అతడు.. ఒమన్‌పై మాత్రం దంచేశాడు. జట్టుకు శుభారంభం ఇస్తూ.. 51 పరుగులతో చెలరేగాడీ హిట్టర్.

# ఐపీవోకి మెడికవర్ హాస్పిటల్స్ రూ.250 కోట్లతో
# హైదరాబాద్‌లో మరో రెండు దవాఖానలు

సూపర్-స్పెషాల్టీ హెల్త్‌కేర్ సేవల సంస్థ మెడికవర్ హాస్పిటల్స్..హైదరాబాద్‌లో మరో 2 హాస్పిటల్స్‌ను ప్రారంభించబోతున్నది. రూ.100 కోట్లతో సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన దవాఖానను ఈ నెల 16న, రూ.150 కోట్లతో కోకాపేట వద్ద ఏర్పాటు చేస్తున్న హాస్పిటల్ ఈ ఏడాది చివరినాటికి అందుబాటులోకి రానున్నట్టు కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కృష్ణ తెలిపారు. దీంతో అదనంగా 800 పడకలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ పెట్టుబడులను అంతర్గత వనరుల ద్వారా, ఆర్థిక సేవల సంస్థల వద్ద రుణాలు తీసుకున్నట్టు చెప్పారు. వ్యాపార విస్తరణకు అవసరమైన నిధులను సేకరించడానికి వచ్చే ఏడాది ఐపీవోకి రానున్నట్టు ఆయన ప్రకటించారు. ఎంతమేర సేకరించేదానిపై ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. మౌలిక సదుపాయాల కల్పనకోసం, రుణాలను తగ్గించుకోవడానికి ఐపీవో ద్వారా సేకరించిన నిధులను వినియోగించనున్నట్టు ఆయన ప్రకటించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.1,850 కోట్లుగా నమోదైన టర్నోవర్, ఈసారి రూ.2 వేల కోట్లు అధిగమించనున్నదన్నారు. తెలంగాణతోపాటు ఏపీ, బెంగళూరు, పూణెలలో 23 హాస్పిటల్స్ ఉండగా, పడకల కెపాసిటీ 5,750 ఉన్నది.చిన్న నగరాలపై




దృష్టిప్రస్తుతం మెట్రో నగరాల్లో దవాఖానాలను ఏర్పాటు చేసిన సంస్థ..సమీప భవిష్యత్తులో ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించనున్నట్టు ఆయన ప్రకటించారు. ఇందుకోసం ఆయా నగరాల్లో చిన్న స్థాయి హాస్పిటల్స్‌ను కొనుగోలు చేసే ఆలోచన కూడా ఉన్నదని, ప్రస్తుతం ఈ విషయంపై ప్రధానంగా దృష్టి సారించినట్టు చెప్పారు. ఇదే క్రమంలో చందానగర్‌లో ఉన్న ఆసుపత్రి సామర్థ్యాన్ని మరో 150 పడకలు పెంచుతున్నట్టు తెలిపారు. హాస్పిటల్ రంగం పలు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నదని, ముఖ్యంగా క్లినికల్ ప్రతిభ ఉన్నవారు చాలా తక్కువ స్థాయిలో ఉన్నారని, దీనికి తోడు హెల్త్‌కేర్ ఖర్చులు అధికం కావడం, అంతర్జాతీయ స్థాయిలో కరెన్సీలు తీవ్ర ఆటుపోటులకు గురికావడం, టారిఫ్‌లు, నూతన మెడికల్ టెక్నాలజీ పరికరాలకోసం అధికంగా నిధులు వెచ్చించాల్సి వస్తున్నదన్నారు.

# హాంకాంగ్‌పై శ్రీలంక విజయం ఈ 4 జట్లకు డూ ఆర్ డై పరిస్థితి

ఆసియా కప్ 2025 2025)లో నిన్న జరిగిన మ్యాచులో శ్రీలంక జట్టు హాంకాంగ్‌పై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ అంత ఈజీగా కొనసాగలేదు. 150 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రీలంక జట్టు ఆటగాళ్లు తడబడ్డారు. ఈ సందర్భంగా శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక తమ జట్టు ప్రదర్శనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, టోర్నమెంట్‌లో మరింత మెరుగ్గా ఆడాలని ఆటగాళ్లను కోరారు.అసలంక ఆవేదనఈ విజయం తమకు ఉపశమనం కలిగించినప్పటికీ, జట్టు ప్రదర్శనలో లోపాలు కనిపించాయని మ్యాచ్ అనంతరం శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక అన్నారు. ముఖ్యంగా బౌలింగ్‌లో మొదటి మూడు ఓవర్లలో జట్టు చాలా బలహీనంగా కనిపించిందని, 16వ ఓవర్‌లో కీలక వికెట్లు కోల్పోవడం తప్పిదమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న ఫార్మాట్‌లో ఇలాంటి తప్పులు జరగవచ్చు, కానీ ఇవి పదేపదే జరగకూడదని అసలంక హెచ్చరించారు. జట్టు తమ ప్రదర్శనను సమీక్షించుకోవాలని, మరింత మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆయన ఆటగాళ్లకు సూచించారు. మరోవైపు హాంగ్‌కాంగ్ బ్యాటింగ్‌ను ప్రశంసిస్తూనే, శ్రీలంక బౌలర్లు మొదటి మూడు ఓవర్లలో చాలా దారుణంగా బౌలింగ్ చేశారని



విమర్శించారు.హాంకాంగ్ కెప్టెన్హాంకాంగ్ కెప్టెన్ యాసిమ్ ముర్తజా తమ జట్టు పోరాటాన్ని ప్రశంసిస్తూనే, కీలక సమయంలో చేజారిన క్యాచ్‌లు తమ ఓటమికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. మేం 150-160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించుకు న్నాం, అది సాధించాం. కానీ ఫీల్డింగ్‌లో చేజారిన క్యాచ్‌లు మాకు చాలా దెబ్బతీశాయని ఆయన వెల్లడించారు.సూపర్ ఫోర్‌కు 2 జట్లుప్రస్తుతం సూపర్ ఫోర్ దశకు ఇండియా, శ్రీలంక జట్లు చేరాయి. ఇక తర్వాత జరగనున్న పాకిస్తాన్, యూఏఈ.. నాకౌట్ మ్యాచ్. దీనిలో ఎవరు గెలుస్తారో వారు సూపర్ ఫోర్‌కు వెళతారు. ఓడిపోయిన జట్టు టోర్నీ నుంచి తప్పుకుంటుంది. వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే నెట్ రన్ రేట్ ఆధారంగా పాకిస్తాన్ జట్టు ముందుకు వెళ్తుంది. అంటే యూఏఈ తప్పక గెలవాల్సిందే.బంగ్లాదేశ్ అఫ్గానిస్తాన్ మ్యాచులో కూడా బంగ్లాదేశ్ తప్పక గెలవాలి. ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అఫ్గానిస్తాన్‌కు ఇంకా శ్రీలంకతో ఒక మ్యాచ్ మిగిలి ఉంది. అఫ్గానిస్తాన్ మ్యాచ్ గెలిస్తే, బంగ్లాదేశ్ కంటే ఎక్కువ పాయింట్లు లభిస్తాయి. అఫ్గానిస్తాన్ రెండు మ్యాచులు ఓడితే అప్పుడు నెట్ రన్ ప్రకారం బంగ్లాదేశ్‌కు అవకాశం లభిస్తుంది.

# ఏటీఎమ్ మెషీన్‌లో డబ్బు ఇరుక్కుపోయినప్పుడు ఏం చేయాలంటే?

ఏటీఎమ్‌లో డబ్బు ఇరుక్కుపోవడమనే సమస్యను చాలా మంది ఏదోక సందర్భంలో ఎదుర్కొనే ఉంటారు. సాంకేతిక సమస్య లేదా ఇతర కారణాల వల్ల అప్పుడప్పుడూ ఇలా జరిగే అవకాశం ఉంది. ఇలా ఇరుక్కున్న డబ్బును బయటకు లాగడం కష్టంగా మారుతుంది. దీంతో, ఏం చేయాలో పాలుపోక జనాలు తెగ ఇబ్బంది పడుతుంటారు. కొన్ని సందర్భాల్లో విత్‌డ్రా చేసుకున్న డబ్బులో కొంత మొత్తాన్ని మెషీన్‌లు ఇస్తుంటాయి. మిగతాది లోపలే ఇరుక్కుపోతుంటుంది. సర్వర్ సమస్యలో లేదా ఏటీఎమ్‌లో సాంకేతిక లోపాలు తలెత్తినప్పుడు ఇలా జరుగుతుంటుంది. అయితే, ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు టెన్షన్ పడాల్సిన అవసరం లేదని అనుభవజ్ఞులు చెబుతున్నారునిపుణులు చెప్పేదాని ప్రకారం, ఏటీఎమ్‌లో నోట్లు ఇరుక్కుపోయినప్పుడు వాటిని బలవంతంగా బయటకు లాగే ప్రయత్నం చేయకూడదు. నోట్లు వాటంతట అవే బయటకు వస్తాయేమో వేచి చూడాలి. రెండు మూడు నిమిషాలు ఆగాలి. చాలా సందర్భాల్లో కొన్ని నిమిషాల తరువాత కరెన్సీ నోట్లు వాటంతట అవే బయటకు వస్తాయి. కాబట్టి, టెన్షన్ పడకుండా ప్రశాంతంగా ఉండాలి. నోట్లు బయటకు రాని పక్షంలో బ్యాంకులు ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినట్టుగా పరిగణించి డబ్బును మళ్లీ కస్టమర్ అకౌంట్‌కు 24 గంటల్లో బదిలీ చేస్తాయి. అకౌంట్‌లో డబ్బు కట్ అయినా మెషీన్ నుంచి నోట్లు బయటకు రాని సందర్భాల్లో ముందుగా ట్రాన్సాక్షన్ రిసీట్‌ను జాగ్రత్తగా పెట్టుకోవాలి రిసీట్ లేని సందర్భాల్లో బ్యాంకు నుంచి వచ్చే ఎస్ఎమ్ఎస్ లేదా బ్యాంట్ స్టేట్‌మెంట్ ద్వారా ఫిర్యాదు




చేయొచ్చు. ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయిన 24 గంటల్లోపు డబ్బు అకౌంట్‌లో పడకపోతే వెంటనే బ్యాంకు కస్టమర్ సర్వీసును సంప్రదించాలి. ఏటీఎమ్ లొకేషన్, అది ఏ బ్యాంకుకు చెందినదీ, విత్ డ్రా చేసిన తేదీ, సమయం, ట్రాన్సాక్షన్ ఐడీ వంటి వివరాలు ఇవ్వాలి.డబ్బు ఇలా ఇరుక్కుపోయిన సందర్భాల్లో ఏటీఎమ్ మెషీన్ మానిటర్ స్క్రీన్‌పై ఉన్న మెసేజ్‌ను ఫొటో తీసుకోవాలని కూడా అనుభవజ్ఞులు చెబుతున్నారు. ఇక కస్టమర్ కేర్ ద్వారా సమస్య పరిష్కారం కాకపోతే వెంటనే సమీపంలోని బ్యాంకు బ్రాంచ్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి. బ్యాంకు అధికారిక వెబ్ సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చు. ఇలాంటప్పుడు కంప్లెయింట్ నెంబర్‌ను గుర్తుంచుకోవాలి. నిపుణులు చెప్పేదాని ప్రకారం, ఇలాంటి సమస్యలన్నీ గరిష్టంగా 10 రోజుల్లోపు పరిష్కారం అవుతాయిసమస్యలు ఎదురైనప్పుడు ఏటీఎమ్‌ను సొంతంగా రిపేర్ చేసే ప్రయత్నం చట్ట విరుద్ధమన్న విషయం అస్సలు మర్చిపోకూడదు. ఇక ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం, బ్యాంకులు ఈ ఫిర్యాదులను గరిష్ఠంగా 45 రోజుల్లోపు పరిష్కరించాలి. లేని పక్షంలో కస్టమర్లకు తాము నష్టపోయిన మొత్తంతో పాటు వడ్డీ కూడా తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

# తప్పేమీ చేయలేదు.. షేక్ హ్యాండ్ కాంట్రవర్సీపై తొలిసారిగా స్పందించిన బీసీసీఐ

: ఆసియా కప్ మ్యాచ్‌లో భారత క్రీడాకారులు పాక్ క్రికెటర్లతో కరచాలనం చేయకపోవడం వివాదంగా మారిన నేపథ్యంలో బీసీసీఐ అధికారి ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి జట్టు సభ్యులతో కరచాలనం చేయాలన్న తప్పనిసరి నిబంధన ఏదీ లేదని స్పష్టం చేశారు. అది కేవలం ఆనవాయితీగా వస్తున్న సుహృద్భావ చర్య మాత్రమేనని అన్నారు ‘మీరు రూల్ బుక్ కనుక చూస్తే.. ప్రత్యర్థి జట్టుతో కరచాలనంపై ఎలాంటి నిబంధన ఉండదు. అది కేవలం జట్ల మధ్య సుహృద్భావ చర్య మాత్రమే. ఆనవాయితీగా భావించొచ్చు. కరచాలనం చేయాలన్నది ప్రపంచవ్యాప్తంగా అన్ని క్రీడల్లో అనుసరించే చట్టం ఏమీ కాదు. మరి ఇలా ప్రత్యేక చట్టం ఏదీ లేనప్పుడు భారత క్రికెటర్లు పాక్ క్రీడాకారులతో కరచాలనం చేయాల్సిన అవసరం ఏమీ లేదు. పాక్‌తో ఉద్రిక్తతల నడుమ షేక్ హ్యాండ్ చేయాల్సిన అవసరం లేదు’ అని సదరు అధికారి పేర్కొన్నారఅయితే, పాక్ మాత్రం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. కరచాలనం వదన్న భారత




క్రీడాకారుల అభిమతాన్ని పాక్ జట్టుకు తెలియజేసి మ్యాచ్ రెఫరీ యాండీ పైక్రాఫ్ట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాలని పేర్కొంది. ఆయనపై అధికారికంగా ఫిర్యాదు చేసింది. యాండీని తొలగించాలని ఐసీసీని కోరింది. ఆయన తీరు ఐసీసీ నిబంధనలకు, క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది. తమ డిమాండ్స్ నెరవేరకపోతే టోర్నీ నుంచి తప్పుకుంటామని కూడా హెచ్చరించింది ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సభ్యులు పాక్ క్రీడాకారులకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. టాస్ సమయంలో ఇరు జట్ల కెప్టెన్లు ముభావంగా ఉన్నారు. మ్యాచ్ గెలిచిన తరువాత కూడా భారత ప్లేయర్లు పాక్ క్రికెటర్లతో చేయి కలపలేదు. మౌనంగా మైదానాన్ని తమలో తామే సెలబ్రేట్ చేసుకున్నారు.

# షాకింగ్.మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు

బంగారం, వెండి కొనుగోలు చేయాలని భావిస్తున్నవారికి మళ్లీ షాకింగ్ న్యూస్. నిన్న తగ్గిన ధరలు కొంత ఊరట ఇచ్చినా, అది ఎక్కువ కాలం నిలవలేదు. మళ్లీ ధరలు పెరిగి, కొనుగోలుదారులను ఆందోళనలోకి నెట్టేశాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సెప్టెంబర్ 16, 2025 ఉదయం 11 గంటల సమయంలో బంగారం, వెండి రేట్లు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ పెరుగుదల పండుగల సీజన్ ముందు మరింత ప్రభావం చూపనుంది.ఈ రోజు బంగారం ధరలు (సెప్టెంబర్ 16, 2025)24-క్యారెట్ బంగారం: గ్రాముకు రూ. 11,193 (రూ. 87 పెరుగుదల22-క్యారెట్ బంగారం: గ్రాముకు రూ. 10,260 (రూ. 80 పెరుగుదల)18-క్యారెట్ బంగారం: గ్రాముకు రూ. 8,395 (రూ. 66 పెరుగుదల)వెండి ధరలు కూడా హైదరాబాద్, విజయవాడలో కిలోకు రూ.1,44,000కు చేరుకున్నాయి. (రూ.1,100 పెరుగుదల) ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (గ్రాముకు) చెన్నైలో 24 క్యారెట్ బంగారం గ్రాముకు రూ.11,215 కాగా, 22 క్యారెట్ రూ.10,280, 18 క్యారెట్ రూ.8,515



ముంబైలో 24 క్యారెట్ రూ.11,193, 22 క్యారెట్ రూ.10,260, 18 క్యారెట్ రూ. 8,395ఢిల్లీలో 24 క్యారెట్ రూ.11,208, 22 క్యారెట్ రూ.10,275, 18 క్యారెట్ రూ.8,409 కోల్‌కతాలో 24 క్యారెట్ రూ.11,193, 22 క్యారెట్ రూ.10,260, 18 క్యారెట్ రూ.8,395 బెంగళూరులో 24 క్యారెట్ రూ.11,193, 22 క్యారెట్ రూ.10,260, 18 క్యారెట్ రూ.8,395.హైదరాబాద్, కేరళ, పూణెలో కూడా బంగారం ధరలు సమానంగా ఉన్నాయి 24 క్యారెట్ రూ.11,193, 22 క్యారెట్ రూ.10,260, 18 క్యారెట్ రూ.8,395. బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి మీరు కొనుగోలు చేయాలని భావించినప్పుడు మళ్లీ రేట్లు గురించి తెలుసుకుని నిర్ణయం తీసుకోవడం మంచిది.

# అంతర్జాతీయ వేదికగా పాకిస్తాన్‌కు ఘోర పరాభవం.

ఆసియా కప్ 2025లో అసలే భారత జట్టు చేతిలో ఓడిపోయి విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్తాన్ జట్టు.. తాజాగా మైదానం వెలుపల కూడా ఘోర పరాజయాన్ని చవిచూసింది. భారత్ %-% పాకిస్తాన్ మ్యాచ్‌లో కరచాలన వివాదం తలెత్తిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత %ూజదీ% మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను ఐసీసీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. పీసీబీ మ్యాచ్ రిఫరీపై ఫిర్యాదు చేసింది. అతను రెండు దేశాల ఆటగాళ్లను కరచాలనం చేయవద్దని కోరాడని ఆరోపించింది. కానీ, ఇప్పుడు ఐసీసీ ఈ విషయంపై తన నిర్ణయాన్ని ఇచ్చింది. ఐసీసీ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించడానికి నిరాకరించింది. నివేదికల



ప్రకారం,ఫిర్యాదు చేసిన కొన్ని గంటల తర్వాత ఐసీసీ దీనిని పూర్తిగా తిరస్కరించింది.వివాదం ఎలా మొదలైంది?సెప్టెంబర్ 14న భారత్-పాకిస్తాన్ మ్యాచ్ ప్రారంభం నుంచే వివాదం మొదలైంది. రెండు జట్ల మధ్య టాస్ జరిగినప్పుడు, సూర్యకుమార్ యాదవ్ పాకిసా _న్ కెప్టెన్ సల్మాన్ అగాతో కరచాలనం చేయలేదు. ఆ తర్వాత, మ్యాచ్ గెలిచిన తర్వాత కూడా టీం ఇండియా పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. అలాగే పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అగా కూడా మ్యాచ్ తర్వాత ప్రెజెంటేషన్‌కు రాలేదు. దీంతో ఈ విషయం మరింత తీవ్రమైంది.

# సూచీల వరుస ర్యాలీకి బ్రేక్



ముంబై,దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. వరుసగా ఎనిమిది రోజులుగా పెరుగుతూ వచ్చిన సూచీలకు ఐటీ, వాహన రంగ షేర్లు ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో సూచీలు నష్టపోయాయి.వడ్డీరేట్ల తగ్గింపుపై అమెరికా ఫెడరల్ రిజర్వు ఈ వారంలోనే నిర్ణయం తీసుకోనుండటంతో మదుపరులు అప్రమత్తకు మొగ్గుచూపారు. ఫలితంగా ఐదు రోజులుగా పెరుగుతూ వచ్చిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 118.96 పాయింట్లు కోల్పోయి 81,785.74 వద్ద ముగియగా, నిఫ్టీ 44.80 పాయింట్లు నష్టపోయి 25,069.20 వద్ద ముగిసింది

# పాపం మంచు వారి అబ్బాయికి అన్ని కష్టాలా



వింటున్నారుగా మనోజ్ ఏమంటున్నారో.. నిజంగానే ఇన్నాళ్లూ మంచు వారబ్బాయి ఇన్ని కష్టాల్లో ఉన్నాడని చాలా మందికి తెలియదు. మిరాయ్ సక్సెస్ ఎవరికి ఎంత ఉపయోగపడుతుందో తెలియదు కానీ మనోజ్‌కు మాత్రం ఊపిరి పోసింది.తననే కాదు.. తన కుటుంబాన్నే కాపాడింది ఈ సినిమా అంటూ కన్నీరు పెట్టుకున్నారు మనోజ్. దీన్నిబట్టి ఈ సినిమా అతడికి ఎంత కీలకమో అర్థమైంది. చాలా ఏళ్ళ గ్యాప్ తర్వాత ఈ మధ్యే భైరవం సినిమాలో విలన్‌గా నటించారు మనోజ్.. కానీ అది వర్కవుట్ కాలేదు. తననే కాదు.. తన కుటుంబాన్నే కాపాడింది ఈ సినిమా అంటూ కన్నీరు పెట్టుకున్నారు మనోజ్. దీన్నిబట్టి ఈ సినిమా అతడికి ఎంత కీలకమో అర్థమైంది. చాలా ఏళ్ళ గ్యాప్ తర్వాత ఈ మధ్యే భైరవం సినిమాలో విలన్‌గా నటించారు మనోజ్.. కానీ అది వర్కవుట్ కాలేదు.ఇప్పుడు మిరాయ్‌తో ప్యాన్ ఇండియన్ యాక్టర్ అయిపోయారు. మనోజ్ సపోర్టింగ్ రోల్స్ చేస్తే ఆఫర్స్ క్యూ కడతాయి. పైగా మంచి పర్ఫార్మర్ కూడా..! ఇన్నాళ్లూ వ్యక్తిగత కారణాలతో కెరీర్‌పై ఫోకస్ చేయని మనోజ్.. ఇకపై వరసగా సినిమాలు చేస్తానంటున్నారు.ఇప్పుడు మిరాయ్‌తో ప్యాన్ ఇండియన్ యాక్టర్ అయిపోయారు. మనోజ్ సపోర్టింగ్ రోల్స్ చేస్తే ఆఫర్స్ క్యూ కడతాయి. పైగా మంచి పర్ఫార్మర్ కూడా..! ఇన్నాళ్లూ వ్యక్తిగత కారణాలతో కెరీర్‌పై ఫోకస్ చేయని మనోజ్.. ఇకపై వరసగా సినిమాలు చేస్తానంటున్నారు.ఆ మధ్య కుటుంబంతో విభేదాల నేపథ్యంలో అన్న విష్ణు నటించిన కన్నప్ప సినిమాపై సెటైర్లు కూడా వేసారు మనోజ్. కానీ ఇప్పుడు అదే విష్ణు మిరాయ్ టీంకు ఆల్ ది బెస్ట్ అని ట్వీట్ చేస్తే.. థ్యాంక్యూ అన్న అని రిప్లై ఇచ్చి ప్రేమను చూపించారు మనోజ్.ఆ మధ్య కుటుంబంతో విభేదాల నేపథ్యంలో అన్న విష్ణు నటించిన కన్నప్ప సినిమాపై సెటైర్లు కూడా వేసారు మనోజ్. కానీ ఇప్పుడు అదే విష్ణు మిరాయ్ టీంకు ఆల్ ది బెస్ట్ అని ట్వీట్ చేస్తే.. థ్యాంక్యూ అన్న అని రిప్లై ఇచ్చి ప్రేమను చూపించారు మనోజ్.మొత్తానికి ఇటు ప్రొఫెషనల్, అటు పర్సనల్‌గా కరెక్ట్ రూట్‌లోనే ఉన్నారీయన. మరి ఈ సక్సెస్ మొత్తానికి ఇటు ప్రొఫెషనల్, అటు పర్సనల్‌గా కరెక్ట్ రూట్‌లోనే ఉన్నారీయన. మరి ఈ సక్సెస్ అన్నాదమ్ములను కూడా కలుపుతుందేమో చూడాలి.

# విజయ్ దేవరకొండ నా సెలబ్రెటీ క్రష్



విజయ్ దేవరకొండ సినిమాలకు ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ఇటీవలే కింగ్డమ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చారు. ఎలాంటి అంచనాలు లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నారు. ఇటీవలే ఓ యంగ్ హీరోయిన్ విజయ్ దేవరకొండ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..?టాలీవడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. అర్జున్ రెడ్డి, గీతా గోవిందం వంటి హిట్లతో స్టార్ డమ్ సంపాదించుకున్నారు. ఇటీవలే కింగ్డమ్ మూవీతో అడియన్స్ ముందుకు వచ్చారు. గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన ఈ మూవీ మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు విజయ్ తన నెక్స్ ప్రాజెక్ట్స్ పై ఫోకస్ పెట్టారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ యంగ్ హీరోయిన్ విజయ్ దేవరకొండ తన సెలబ్రెటీ క్రష్ అని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు.. కోలీవుడ్ హీరోయిన్ అనికా సురేంద్రన్. నవంబర్ 27, 2004న కేరళలోని మంజేరిలో జన్మించారు. ఆరేళ్ల వయసులోనే బాలనటిగా తెరంగేట్రం చేసింది. 2010లో కథ తుడారున్న చిత్రంతో మలయాళ సినిమాలో బాలనటిగా అరంగేట్రం చేసింది. 2022 వరకు దాదాపు 12 సంవత్స రాలు తమిళ, తెలుగు సినిమాల్లో బాలనటిగా నటించి గుర్తింపు తెచ్చుకుంది. 2015లో గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వం వహించిన ఎన్నై అరిందాల్ చిత్రంతో అనికా సురేంద్రన్ తమిళ సినిమాలో బాలనటిగా అరంగేట్రం చేసింది. ఇందులో త్రిష, అజిత్ కూతురిగా కనిపంచింది. బాలనటిగా అనేక చిత్రాల్లో నటించిన ఆమె.. ఇప్పుడు కథానాయికగా మారి ంది. ఇప్పుడిప్పుడే హీరోయిన్ గా నటిస్తుంది. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఫిబ్రవరి 2025లో థియేటర్లలో విడుదలైన నిలవుకు ఎన్మేల్ ఎన్నడి కోపం (జాబిలమ్మా నీకు అంత కోపమా) చిత్రంలో నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సెలబ్రెటీ క్రష్ ఎవరు అని అడగ్గా.. తెలుగు హీరో విజయ్ దేవరకొండ అని చెప్పుకొచ్చింది. దీంతో అనిక కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.

# జానపద గాథతో 'జటాధర'



నవ దళపతి సుధీర్ బాబు నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర' లో ఆసక్తికరమైన స్టార్ కాస్ట్ ఉంది. ఈ సినిమాతోనే బాలీవుడ్ భామ, శతృఘ్న సిన్హా కుమార్తె సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. అలానే చాలా కాలం తర్వాత శిల్పా శిరోద్కర్ తెలుగు సినిమా రంగంలోకి రీ-ఎంట్రీ ఇస్తోంది. అప్పట్లో ఉదయ్ కిరణ్ 'లవ్ టుడే'లో హీరోయిన్ గా నటించిన టీ-సీరిస్ అధినేత భూషణ్ కుమార్ భార్య దివ్యా ఖోస్లా కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. ఇతర ప్రధాన పాత్రలను ఇంద్రకృష్ణ, రవిప్రకాశ్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్ తదితరులు పోషిస్తున్నారు. తెలుగు, హిందీ భాషల్లో రూపుదిద్దుకుంటున్న ఈ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. దీనికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తున్నారు. హై-ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ను అందించబోతోందని వారు తెలిపారు.జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పణలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమా గురించి జీ స్టూడియోస్ సీబీఓ ఉమేశ్ కుమార్ బన్సాల్ మాట్లాడుతూ, 'జటాధర' సాధారణ సినిమా కాదు. ఇది ఒక గ్రేట్ ఎక్స్ పీరియన్స్ ను ప్రేక్షకులకు ఇవ్వబోతోంది. ఈ మూవీ స్కేల్, స్టోరీ టెల్లింగ్, విజన్ పరంగా ఇది ఓ కొత్త లోకంలోకి ఆడియెన్స్ కు తీసుకెళ్తాయి' అని అన్నారు. ఇది ఎమషనల్ గా, విజువల్ గా రేర్ ఎక్స్ పీరియన్స్ ను అందిస్తుందని ప్రేరణ అరోరా తెలిపారు. 'జటాధర' ఒక ఫోక్ టేల్ నుండి పుట్టిన అద్భుతమైన కథ అని, డివైన్ పవర్, కాస్మిక్ డెస్టినీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని దర్శకులు అభిషేక్, వెంకట్ కళ్యాణ్ చెప్పారు

# బ్యాడ్ లక్ అంటే నిధి పాపదే పాపం



ఒక ఇంటర్వ్యూలో కోట శ్రీనివాసరావు ఇండస్ట్రీలో ఉండడం గురించి ఒక డైలాగ్ చెప్తాడు. ఇండస్ట్రీలో ఉండాలంటే గుమ్మడికాయంత టాలెంట్ ఉంటే సరిపోదు.. ఆవగింజంత అదృష్టం కూడా ఉండాలట. పాపం ప్రస్తుతం హాట్ బ్యూటీ నిధి అగర్వాల్ గురించి ఫ్యాన్స్ అందరూ అలానే అనుకుంటున్నారు. అదృష్టం వచ్చినట్టే వచ్చి చేజారిపోతుందని. నిధి.. సవ్యసాచి సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది. అమ్మడి అందానికి మొదటి సినిమాకే కుర్రకారు క్యూ కట్టేశారు. ఇక ఉండిపో ఉండిపో అని ఇస్మార్ట్ శంకర్ లో అందంగా అందాలను చూపించేసరికి.. నిధి పాపనే గుండెల్లో ఉంచేసుకున్నారు.ఇస్మార్ట్ శంకర్ హిట్ తరువాత నిధి స్టార్ హీరోయిన్ గా మారుతుంది అనుకున్నారు. కానీ, అవకాశాలు కూడా కరువయ్యాయి. అయినా పట్టువదలని లేడీ విక్రమార్కుడిలా నిధి తమిళ్, తెలుగు రెండింటిని కవర్ చేసి.. రెండు చోట్ల బొక్కబోర్లా పడింది. మధ్యలో కొద్దిగా గ్యాప్ తీసుకొని హరిహర వీరమల్లుతో వీరవిహారం చేసింది. అమ్మడి నటన, డ్యాన్స్ కు ఫ్యాన్స్ ఫిదా అయితే అయ్యారు కానీ, విజయాన్ని అందించలేకపోయారు. అలా వీరమల్లు కూడా తుస్సుమంది.ఇక వీరమల్లు పోయినా మిరాయ్ లో ఒక స్పెషల్ సాంగ్ చేశాం కదా.. అది హిట్ అయితే రేంజ్ మారిపోతుంది అని ఎన్నో అంచనాలు పెట్టుకుంది. అనుకున్నది ఒక్కటి అయ్యింది ఒక్కటి అన్నట్లు.. మీరే లో కథ డిస్టర్బ్ అవుతుందని స్పెషల్ సాంగ్ ఏంటి.. వైరల్ అయిన సాంగ్ నే తీసేశారు. దీంతో బంగారం లాంటి సాంగ్ కూడా ఎడిట్ లోకి పోయింది. అలా నిధి స్పెషల్ సాంగ్ కానరాకుండా పోయింది. మిరాయ్ లో కనుక నిధి సాంగ్ ఉండి ఉంటే.. ఈపాటికి నిధి పాప సోషల్ మీడియా సెన్సేషన్ గా మారిపోయేది. ఇక్కడ కూడా అమ్మడిని బ్యాడ్ లక్ వదలలేదు.ఇక ప్రస్తుతం నిధి ఆశలన్నీ ది రాజాసాబ్ పైనే పెట్టుకుంది. ప్రభాస్ హీరోగా మారుతీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో నిధి ఒక హీరోయిన్ గా నటిస్తోంది. టీజర్ చూసాక ప్రభాస్ ప్రేమించేది నిధినే అని తెలుస్తోంది. ఈ లెక్కన మెయిన్ హీరోయిన్ నిధినే అని టాక్. ఇక మాళవిక మోహనన్, రిద్ది కుమార్ ఉన్నా చాలా కనిపించి మొదటనే మార్కులు కొట్టేసింది నిధి. ఇక రాజాసాబ్ సంక్రాంతి కానుకగా రిలీజ్ కావడానికి సిద్ధమవుతుంది. ఇన్ని బ్యాడ్ లక్ లు వచ్చినా.. నిధి, రాజాసాబ్ పై ఎంతో నమ్మకాన్ని పెట్టుకుంది. మరి ఆ సినిమా అయినా అమ్మడిని కాపాడుతుందా.. ? లేదా.. ? అనేది చూడాలి.

# హరిత హరీష్ సింపతీ గేమ్ ఇమ్మాన్యుయెల్ కామెడీ షో



బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్ మొదటి వారం సక్సెస్ ఫుల్‌గా ముగిసింది. కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఫస్ట్ కంటెస్టెంట్‌గా ఎలిమినేట్ కాగా, రెండో వారం ఆసక్తికరంగా ఆరంభమైంది. ఎనిమిదో రోజు ఎపిసోడ్‌లో హౌజ్‌లో ఫుడ్ చర్చలు, సింపతీ గేమ్, కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్, నామినేషన్లతో హైలైట్‌గా నిలిచింది. మొదటి ఎలిమినేషన్ తరువాత హౌజ్‌లో ఫుడ్ అంశమే పెద్ద చర్చకు దారి తీసింది. ఎవరికెంత ఇవ్వాలి, ఫ్రూట్స్ పంపిణీ ఎలా ఉండాలి, దొంగతనం జరగకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై కంటెస్టెంట్లు చర్చించారు. అదే సమయంలో ఎవరు కుక్ చేయాలి, కెప్టెన్‌కి అసిస్టెంట్లు ఎవరవ్వాలి అనే అంశం కూడా డిబేట్‌గా మారింది. ఈ సందర్భంలో హరిత హరీష్ మౌనం పాటిస్తూ ఒంటరిగా కనిపించాడు.హరిత హరీష్ సైలెంట్‌గా ఉండటంపై బిగ్ బాస్ అతడిని కన్ఫెషన్ రూమ్‌కి పిలిపించారు. తనపై క్యారెక్టర్ అస్సాసినేషన్ జరుగుతోందని, ముఖ్యంగా రెడ్ రోజెస్ విషయాన్ని తప్పుగా చూపిస్తున్నారని హరీష్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన ఫ్యామిలీపై దాని ప్రభావం ఎలా ఉంటుందో అని ఆందోళన వ్యక్తం చేశాడు. దీనికి బిగ్ బాస్ స్పందిస్తూ, ఆటలో ఇలాంటి ఆటుపోట్లు సహజమని, వాటిని ఎదుర్కోవడమే సక్సెస్ కీ అని ధైర్యం నింపారు. అలాగే హరీష్‌ని చూసుకోవాలని రాముకి బాధ్యత అప్పగించారు. మరోవైపు ఇమ్మాన్యుయెల్ తన కామెడీతో హౌజ్‌లో నవ్వులు పూయించాడు. రీతూ చౌదరీ, డీమాన్ పవన్ ప్రైవేట్‌గా భోజనం చేస్తుండగా, రీతూని మిస్ అవుతున్నానని, పవన్ మధ్యలోకి వచ్చాడని ఫన్నీగా కామెంట్ చేశాడు ఇమ్ము. తర్వాత తనూజ తన నడుము గిల్లిందని చెప్పి కూడా హౌజ్‌ని నవ్వుల్లో ముంచేశాడు. ఇది ఆ రోజు ఎపిసోడ్‌లో హైలైట్‌గా నిలిచింది.నామినేషన్ల సమయంలో కెప్టెన్ సంజన తప్ప మిగతావారంతా ఇద్దరిని నామినేట్ చేశారు. తనూజ మొదట హరీష్‌ని నామినేట్ చేసింది. బుల్లితెరపై బిగ్‌బాస్ రియాల్టీ షోకు మంచి రెస్పాన్స్ వస్తుంది. అందుకే అన్ని భాషలలో ఈ షోను చూసేందుకు జనాలు తెగ ఆసక్తి చూపిస్తుంటారు. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో ఈ షో ఇప్పటికే పలు సీజన్స్ కంప్లీట్ చేసుకుంది. ప్రస్తుతం తెలుగులో ఈ షో 8 సీజన్స్ కంప్లీట్ కాగా.. ఇప్పుడు 9వ సీజన్ స్టార్ట్ అయ్యింది. ఇటీవలే ఫస్ట్ వీక్ ఎలిమినేషన్ ప్రాసెస్ సైతం జరిగిపోయింది. అయితే ఓ హీరోయిన్ మాత్రం బిగ్‌బాస్ షోపై సంచలన కామెంట్స్ చేసింది. అంతేకాదు.. దాదాపు 11 సంవత్సరాలుగా ఈ షో ఆఫర్ రిజెక్ట్ చేస్తుందట. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ తను శ్రీ దత్తా. వీరభద్ర సినిమాతో తెలుగు సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టింది. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆ తర్వాత హిందీలో వరుస సినిమాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఆ తర్వాత సినిమాలకు దూరమై పెళ్లి చేసుకుని సెటిల్ అయ్యింది. ఇటీవలే తన ఇంట్లో వాళ్లు వేధిస్తున్నారని.. టార్చర్ తట్టుకోలేకపోతున్నానని.. ఎవరైనా సాయం చేయాలంటూ ఓ వీడియోను షేర్ చేసింది. దీంతో ఆ వీడియో నెట్టింట హాట్ టాపిక్ అయ్యింది. ఇక ఇప్పుడు బిగ్‌బాస్ షోపై సంచలన కామెంట్స్ చేసింది. గత 11 సంవత్సరాలుగా తనకు బిగ్‌బాస్ ఆఫర్ వస్తుందని.. తనకు రూ.1.65 కోట్లు ఆఫర్ చేసినా ఆ షోకు వెళ్లడం లేదని చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాలు వెల్లడించింది. నిర్మాతలు తనకు నింగి నుంచి చంద్రుడిని తీసుకొచ్చినా జీవితంలో బిగ్ బాస్ షోకు వెళ్లనని తెలిపింది.బిగ్‌బాస్ షోలో మహిళలు, పురుషులు ఒకే బెడ్ పై పడుకుంటారు.. అదే ప్లేస్ లో కొట్లాడుకుంటారు. నా ఆహం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటాను. ఈ రియాల్టీ షో కోసం ఒకే మంచచంపై మరో వ్యక్తితో పడుకునే అమ్మాయిని వారు ఎలా అనుకుంటారు.. ? నేను అంత చీప్ కాదు.. నాకు ఎన్ని కోట్లు ఇచ్చినా బిగ్‌బాస్ వెళ్లను.. నా కుటుంబంతోనే కలిసి ఉంటాను అంటూ చెప్పుకొచ్చింది.గత వారం తన ప్రవర్తనపై ఆయన అవమానకరంగా మాట్లాడాడని, ఫుడ్ విషయంలో కూడా ఇబ్బంది కలిగించాడని ఆరోపించింది. ఇద్దరి మధ్య ఘర్షణాత్మక వాగ్వాదం చోటు చేసుకుంది. రెండో నామినేషన్‌గా ఫ్లోరా సైనీని ఎంచుకుని, ప్రతిదానికి గొడవ పెట్టుకుంటుందని ప్రశ్నించింది. మర్యాద మనీష్.. భరణిని నామినేట్ చేస్తూ, గొడవలు పెట్టుకుంటున్నాడని, డబుల్ గేమ్ ఆడుతున్నాడని విమర్శించాడు. రీతూని నామినేట్ చేస్తూ రూల్స్ బ్రేక్ చేస్తుందని, పనులు సరిగ్గా చేయడం లేదని ఆరోపించాడు. రీతూ దీనిపై కౌంటర్ ఇచ్చింది.శనివారం, ఆదివారం షోలో నాగార్జున వ్యాఖ్యలతో హరీష్ ఇమేజ్ దెబ్బతిందని, దాంతో ఆయన సింపతీ గేమ్ ఆడుతున్నట్టుగా ఇతర కంటెస్టెంట్లు అభిప్రాయపడ్డారు. మొత్తానికి రెండో వారం మొదటి ఎపిసోడ్ ఫుడ్ చర్చలు, హరీష్ భావోద్వేగాలు, ఇమ్మాన్యుయెల్ కామెడీ, నామినేషన్లలో ఘర్షణలతో ఆసక్తికరంగా సాగింది.

# భాగ్యశ్రీ బోర్సే కోలీవుడ్ ఎంట్రీ ఖాయం



సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న'కాంత' చిత్రంతో యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే కోలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు.భాగ్యశ్రీ బోర్సే కోలీవుడ్ ఎంట్రీ ఖాయంవేఫేరర్ ఫిలిమ్స్ సహకారంతో స్పిరిట్ మీడియా నిర్మించిన ఈ చిత్రంలో సముద్రఖని ముఖ్య పాత్ర పోషించారు. మద్రాస్ మహానగరంలో 1950నాటి సంస్కృతి నేపథ్యంలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కోలీవుడ్ ఎంట్రీ ఖాయంఈ ఎంట్రీ గురించి భాగ్యశ్రీ మాట్లాడుతూ, 'కాంత'తో తమిళంగా ఉంది. ఇది నా సినీ కెరీర్‌కు అత్యంత ప్రత్యేకమైనది. దుల్కర్, సముద్రఖని వంటి సీనియర్ ఆర్టిస్టులతో కలిసి ఈ అందమైన కథకు ప్రాణం పోయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.ఈ సినిమా చిత్రీకరణ సమయంలో మేము ఎంతగానో ఎంజాయ్ చేశాం.. అదే అనుభూతిని ప్రేక్షకులు కూడా పొందుతారు. మున్ముందు కోలీవుడ్ ప్రేక్షకులు నన్ను ఆదరిస్తారని బలంగా నమ్ముతున్నాను' అని ఆమె పేర్కొన్నారు.ఇదిలాఉంటే భాగ్య శ్రీ నటించిన కింగ్డమ్ ఇటీవలే విడుదలై హిట్ అవగా ఆంధ్రా కింగ్ తాలుఖా ( అల్లు అర్జున్ ,అట్లీ కాంబోలో వస్తున్న సినిమాలోనూ నటిస్తోంది. ఇవిగాక మరో రెండు తెలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది.

# కిష్కింధపురి'పై చిరంజీవి ప్రశంసలు



యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'కిష్కింధపురి' ఈ సినిమాకు కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. హారర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాను చూసిన అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి సినిమాపై ప్రశంసలు కురిపించాడు.మన శంకర వరప్రసాద్ గారు చిత్ర నిర్మాత సాహు గారపాటి నిర్మాణంలో వచ్చిన మరో చిత్రం కిష్కింధపురి. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా చూసిన నాకు చిత్రయూనిట్ అంతా కలిసి మంచి ప్రయత్నం చేశారు అనిపించింది. ఈ చిత్రం ఇంతటి విజయం సాధించినందుకు చిత్రబృందానికి నా శుభాకాంక్షలు. సాధారణంగా హారర్ సినిమాలంటే భయంని ఎలివెట్ బాగుంది. శారీకర వైకల్యం కంటే మానసిక వైకల్యం చాలా ప్రమాదకరమని మేకర్స్ చక్కని సందేశం ఇచ్చారు.

**Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567**